


ఈ రోజు మనకు ఒక కోరిక ఉండాలి.. దేశం జీవించేలా చనిపోవాలనే కోరిక

- సుభాష్ చంద్రబోస్

REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 | సంచిక : 131 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (29-01-2023) | పేజీలు : 9

## రాష్ట్రంలో చిచ్చుపెట్టే వ్యక్తిని కాను.... చక్కదిద్దేవాడిని

- నా వెంట బలంగా నిలబడండి.. పని చేయకుంటే నిలదీయండి
- వైసీపీ నాయకుడికి ఉన్నది అణగారిన కులాలపై ఆధిపత్యం, అహంకారం మాత్రమే
- స్వప్రయోజనాల కోసం రాష్ట్రం విడదీయాలని కోరితే సహించం
- కులాలు బయటకు వచ్చి తెలంగాణ యువతలా ఆలోచించండి.
- పోలీస్ స్టేషన్లో సీఐ, ఎస్సైలను కొట్టిన వ్యక్తి ఇప్పుడు రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడే నాయకుడు
- నేరరహిత ఆంధ్రప్రదేశ్ జనసేన లక్ష్యం
- యువతను పూర్తిగా నిర్వీర్యం చేసిన వైసీపీ ప్రభుత్వం లి రాజకీయ స్థిరత్వం కోసం జనసేనకు అవకాశం ఇవ్వండి
- జీవితమంతా ఆంధ్రప్రదేశ్ కోసం కూలీగా పని చేస్తా
- మంగళగిరి పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణుల సమావేశంలో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్



**మంగళగిరి, (జనస్వరం) :** కోనసీమలో నాలుగు కులాల మధ్య చిచ్చుపెట్టి చలి కాచుకుందాం అనుకున్నారు.. సొంత మంత్రి ఇంటిని తగులబెట్టించారు. కనీసం ఈ రోజు వరకు ఆయనను పరామర్శించింది లేదు.. ఆ కేసు కూడా ఏమైందో తెలియదు. ఈ వైసీపీ నాయకుడికి అధికారం కోసం కింది కులాలను వాడుకోవాలి అనే తాపత్రయం, ఆధిపత్య ధోరణి తప్ప మరేం లేవు. వీరి కుటిల నీతిని యువత అర్థం చేసుకోవాలి.. తెలంగాణ యువత మాదిరి కులాలకు అతీతంగా రాష్ట్ర యువత బయటకు వచ్చి ఈ పాలకుల కుతంత్రాలు పసిగట్టకపోతే రాష్ట్రం పూర్తిగా అధోగతి పాలవుతుంది’ అని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అన్నారు. 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మంగళగిరిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జెండా ఎగురవేసిన అనంతరం పార్టీ నేతలు, శ్రేణులను ఉద్దేశించి పవన్ కళ్యాణ్ ప్రసంగించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ “మొన్న రాజమహేంద్రవరానికి చెందిన ఓ వైసీపీ నాయకురాలు కులాలను కించపరిచేలా దారుణమైన వ్యాఖ్యలు చేశారు. ఆమెకు అధికార పార్టీలో పదవి ఉంది. ఆ వ్యాఖ్యలు ఇతర కులాలను తీవ్రంగా కించపరిచే విధంగా ఉన్నాయి. కనీసం ఆ పార్టీ నాయకురాలి మీద, ఆమె వ్యాఖ్యల మీద వైసీపీ నాయకత్వం చర్యలు తీసుకున్నది లేదు. ఇదీ వైసీపీ నాయకుడి నైజం. ప్రతి కులానికి ఆత్మాభిమానం ఉంటుంది. దానిని కించపరిచే మాటలు మాట్లాడితే మాత్రం సహించేది లేదు. ఆంధ్ర ప్రజలకు కులం మీద ఉన్న పిచ్చి ఆంధ్ర జాతి మీద లేదు. కులం తాలూకా అసమానతలు, వారి సామాజిక పరిస్థితులు అర్థం చేసుకున్న భారతీయుణ్ణి. కచ్చితంగా ప్రతి కులం సాధికారత, స్వాభిమానం కాపాడేలా చూస్తాం.

**పాలకుల దుర్నీతిని గ్రహించండి**

కులాల మధ్య చిచ్చుపెట్టి పాలకుల దుర్నీతిని అర్థం చేసుకోకపోతే... అభివృద్ధి తమిళనాడు, గుజరాత్, కర్ణాటక వంటి ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోతుంది. ఆంధ్రప్రదేశ్ కు రాజకీయ స్థిరత్వం కావాలి. జనసేన పార్టీ వల్ల అది వస్తుంది అని ప్రజలు బలంగా నమ్మి నా వెంట నిలబడండి. కచ్చితంగా ఒక కూలీగా మారి ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధిని మీకు కళ్లకు కట్టినట్టు చూపిస్తాను. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇచ్చిన విందుకు వెళ్ళినప్పుడు గద్దర్ కలిశారు. ఆయన ఒక మాట అన్నారు.. ఒక చేయి మన కులం కోసం అందిస్తే రెండో చెయ్యి అభ్యున్నతి సాధించాల్సిన కులాలకు అందించాలి అని... అది నిజంగా సత్యం.

**మీ అవసరాల కోసం రాష్ట్రం ముక్కలు చేయాలా?**

ధర్మాన ప్రసాదరావు లాంటి సీనియర్ నాయకులు ఉత్తరాంధ్ర ప్రత్యేక రాష్ట్రం కావాలని అడుగుతుంటే, బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి వంటి నేతలు రాయలసీమ మాకు ప్రత్యేక రాష్ట్రం కావాలని కోరుతున్నారు. రాయలసీమ నుంచి ఇంతమంది ముఖ్యమంత్రులు వచ్చారు కదా.. రాయలసీమ ప్రాంతానికి చేసింది ఏమిటి..? ఇప్పుడు కొత్తగా మీరు చేసేది ఏంటి? మీకు పదవులు లేనప్పుడు, మీ సొంత ప్రయోజనాలు కోసం రాష్ట్రాలు విడదీయండి అంటే తోలు తీసి కూర్చోబెడతాం. ఇప్పటికే చాలా విసిగిపోయి ఉన్నాం. మీ డ్రామాలు ఆపండి. ముందు కర్నూలులో వలసలు గురించి, సీమ సాగునీటి గురించి, కడప

వివరాలు 4 లో ...

## ప్రభుత్వ ఆసుపత్రి అంటే ప్రజలు భయపడకూడదు

- ఏళ్లు గడచినా క్షేత్ర స్థాయిలో రోగులకు వసతులు లేవు
- సీటీ స్కాన్ యంత్రం ఏడాది క్రితం చెడిపోతే పట్టించుకోరా?
- రక్త నిల్వలు తగ్గితే ఇవ్వడానికి జనసైనికులు సిద్ధంగా ఉన్నారు.
- వసతుల కల్పనలో పాలకులు బాధ్యతగా వ్యవహరించాలి.
- తెనాలి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్
- అన్ని విభాగాల పరిశీలన.. రోగులతో మాటామంతి..



**తెనాలి, (జనస్వరం) :** ప్రభుత్వ ఆసుపత్రి అంటే ప్రజలు భయపడుతూ వచ్చే పరిస్థితులు ఉండకూడదని, పేదవారికే పరిమితం కాకూడదని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. కనీస మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంలో ఉన్న వారి మీద ఉంటుందన్నారు. చిన్న చిన్న సమస్యలు ఉన్నా సరిదిద్దుకోవాల్సిన అంశాలపై పాలకులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. శనివారం తెనాలి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. సుమారు మూడు గంటల పాటు ప్రతి విభాగాన్ని పరిశీలించారు. ఓపీ సేవలు, అత్యవసర విభాగం, సీటీ స్కాన్, తల్లిపిల్లల వార్డులను సందర్శించారు.


వివరాలు 4 లో ...

## ప్రజలను మోసం చేయడంలో ఘనులు వైసీపీ నాయకులు

- పవన్ కళ్యాణ్ లాంటి గొప్ప నాయకుడు దగ్గర కార్యకర్తగా పని చేయడం గర్వంగా ఉంది.
- అనంతపురం జిల్లా కార్యకర్తల సమావేశంలో పీ.ఏ.సీ. సభ్యులు కొణిదెల నాగబాబు



**అనంతపురం, (జనస్వరం) :** అప్పుడేమో అబద్ధపు హామీలు, అసత్య ప్రచారలతో అధికారం చేజిక్కించుకున్నారు.. ఇప్పుడేమో పరిపాలన చేత కాక ప్రభుత్వ వైఫల్యాల గురించి ప్రజలు ఎక్కడ నిలదీస్తారోనని.. ప్రజల దృష్టి మరల్చడానికి పనికిమాలిన మాటలతో ప్రజలను మోసం చేయడంలో వై.సీ.పీ. నాయకులు ఘనత సాధించారని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు కొణిదెల నాగబాబు స్పష్టం చేశారు. అనంతపురంలో ఆదివారం జరిగిన జనసేన పార్టీ కార్యకర్తల సమావేశంలో నాగబాబు మాట్లాడారు. జగన్ రెడ్డి నటనకు ఆకర్షితులైన ప్రజలు ఆయనను ముఖ్యమంత్రి పదవిలో కూర్చోబెడితే అదే నటనతో ప్రజా ధనాన్ని దోచుకుంటున్నారన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం పని చేయాల్సిన ప్రభుత్వం, మంత్రులు వ్యక్తిగత స్వలాభాల కోసం పని చేస్తున్నారని పేర్కొన్నారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ లాంటి గొప్ప నాయకుడు దగ్గర కార్యకర్తగా పని చేయడం గర్వంగా ఉన్నదని, ప్రజలంతా ఇప్పుడు పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని వెల్లడించారు. అనంతపురం జిల్లాలోని వీర మహిళలు, జనసైనికుల మీద వైసీపీ నాయకులు దాడులకు తెగబడుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, అకారణంగా బెదిరింపులకు, దాడులకు తెగబడే వారిని ప్రతిఘటించాలన్నారు. అనంతపురం జిల్లా అధ్యక్షులు టీ.సీ. వరుణ్ జిల్లా సమగ్ర నివేదిక వివరించిన అనంతరం అనంతపురంలో జనసేన పార్టీ బలోపేతం కోసం అన్ని స్థాయిల్లో కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. పీ.ఏ.సి. సభ్యులు కందుల దుర్గేశ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, అధికార ప్రతినిధి కూసంపూడి




ఇండియా టుడే, సీ–ఓటర్ మోస్ట్ పాపులర్ సి.ఎం. సర్వేలో 56.5% నుండి 39.7% కి పడిపోయిన జగన్మోహన్ రెడ్డి గ్రాఫ్!!

# అక్రిడేషన్ ఉంటేనే విలేకరులా..? కనువిప్పు కావాలి..!

**- ఆర్టికల్ 19ఏ(1) ప్రకారం భావ స్వేచ్ఛ ప్రకటన హక్కుంది..**
**- అధికారులరా..!! పోలీసులారా..!! తోటి విలేకరులారా..!!తెలుసుకోండి..**

అక్రిడేషన్ లేకపోతే విలేకరి కానప్పుడు. మరి కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఆర్ఎన్ఐ పబ్లిషింగ్ సర్టిఫికెట్స్ కి విలువ లేదా..?? వారు సంపాదకులు కారా..??. అక్రిడేషన్ కన్నా కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్ఎన్ఐ సర్టిఫికేట్‌కే విలువ ఎక్కువ. తెలుసుకోండి, కాదని మీరైనా గ్యారంటీ ఇస్తారా..??. అక్రిడేషన్ కార్డులు ప్రభుత్వ రాయితీలకు మాత్రమే ఉపయోగపడుతుంది. అక్రిడేషన్లు బ్రహ్మ పదార్థమైనట్లు, అవి ఉంటేనే జర్నలిస్టులు అనే సంప్రదాయం ఏదైతో ఉందో అది మనిషి ప్రాథమిక విధులను భంగం కలిగించడమే అవుతుంది. ప్రభుత్వమైనా, ప్రభుత్వ అధికారులైన, సంస్థలైనా, ఆయా సంస్థల్లో పనిచేసే వారెవరైనా అక్రిడేషన్ లేదని రిపోర్టర్లను/జర్నలిస్టులను అడ్డుకుంటే, అలాంటి వారిపై న్యాయస్థానాల ద్వారా చట్ట పరమైన చర్యలు తీసుకోవచ్చు. ఈ రోజు అక్రిడేషన్ ఉంటేనే నిజమైన రిపోర్టర్ లేకపోతే నకిలీ రిపోర్టర్ అని పోలీసులను, ప్రజలను పక్క తోవ పట్టించి అక్రిడియేషన్స్ లేని తోటి రిపోర్టర్స్ ని కించపరిచే విధంగా మాట్లాడడం పబ్లిషింగ్ యాక్ట్‌కి విరుద్ధం.. ఇది తెలుసా..?? అక్రిడియేషన్స్ ఉన్న విలేకరులారా...అక్రిడియేషన్స్ లేకపోతే రిపోర్టర్స్ కాదని ఎక్కడైనా.. ఏమైనా రూల్ రాసి పెట్టి ఉందా..?? ఉంటే కొంచెం చూపించండి..?? ఇండియన్ ఇన్‌స్టిట్యూట్‌లో నాలుగో ఎస్టేట్‌కు ఉన్న నియమ, నిబంధనలు ఎప్పుడైనా చదివారా..?? ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాలకు ఆయా జిల్లాల్లోని జిల్లా కలెక్టర్, డీపీఆర్ఓలు ప్రభుత్వ నిబంధనలకు లోబడి అక్రిడేషన్లు జారిచేస్తారు. సంస్థలో పని చేసే రిపోర్టర్లందరికి అక్రిడేషన్లు ఇవ్వరు. మరి అక్రిడియేషన్స్ లేని వారందరు రిపోర్టర్స్ కారా..?? ఆయా జిల్లా కలెక్టర్లు, డీపీఆర్ఓలకు ఆర్ఎన్ఐ పబ్లిషింగ్ యక్ట్ రూల్స్ వారికి తెలియవు అని మీ అభిప్రాయం. వారికి లేని అభ్యంతరాలు మీకెందుకు..?? నకిలీ రిపోర్టర్స్ అని నెత్తి, నోరు కొట్టు కుంటున్నారు. రిపోర్టర్లకి సంస్థ గుర్తింపు కార్డ్ ఉండగా నకిలీ అని ఎలా అంటారు..? రిపోర్టర్లకు వుండవలసింది ఆ సంస్థ జారి చేసిన ఐడి కార్డు. అక్రిడేషన్ కొలమానం కాదు.

అది కేవలం ప్రభుత్వ రాయతీలకు మాత్రమే.. మావి పత్రికలు, ఛానెల్స్ కానప్పుడు గవర్నమెంట్ ఎందుకు రిజిస్ట్రేషన్స్ చేస్తున్నారు?? వారికి లేని బాధ మీకెందుకు?? అసలు అక్రిడియేషన్ అంటే ఏంటో, సంస్థ గుర్తింపు కార్డ్ అంటే ఏంటో ముందు తెలుసుకోండి. అయా.. ఈ ముఖ్య విషయాలు తెలుసుకోండి. ఒక సంస్థ కొన్ని లక్షల పెట్టి ఛానల్ లేదా పత్రిక స్థాపించి, ప్రభుత్వం చేత పర్మిషన్స్ తీసుకొని, పూర్తి అవగాహనతో ఉన్న రిపోర్టర్స్ ని నియమించుకొని, సంస్థ ఐడి కార్డ్ మరియు లోగో ఇచ్చి న్యూస్ కొరకు పంపిస్తే నకిలీ రిపోర్టర్స్ అని ఎలా చెప్పగలరు..?? గమనించండి. ఒక ఛానల్‌లో ఒక

## ఎడిటోరియల్

జిల్లాలో 100 మంది రిపోర్టర్లు పనిచేస్తారు. అయితే ఆయా జిల్లాల కలెక్టర్లు, డీపీఆర్ఓలు ప్రభుత్వ నియమ, నిబంధనలకు లోబడి కొందరికి మాత్రమే అక్రెడిటషన్ కార్డులను మంజూరు చేస్తారు. ఆలాంటప్పుడు మిగిలిన వారు రిపోర్టర్స్ కాదా, వారందరు నకిలీలా..?? ముఖ్యంగా చెప్పవల్సింది ఏంటి అంటే "అక్రిడేషన్ ఎప్పటికీ జర్నలిస్టుకు ప్రామాణికం కాదు".

అతను రాసే వార్తలే ప్రామా ణికం, వార్తలో సత్తా ఉండాలి.. ఇక మీ కలానికి/కెమెరాకి పదును పెట్టండి.. కత్తిలా మార్చండి. జర్నలిజం అంటే మక్కువ ఉన్న వారికి, జర్నలిజంలోకి రావాలనుకునే వారి కి.. అక్రిడేషన్ కార్డు జీవితం కాదు, జాబ్ కార్డ్ కాదు. మీ రు రాబట్టిన సమాచారాన్ని, నిజాన్ని నిర్భయంగా ప్రజల ముందు పెట్టే ప్రతి ఒక్కడు జర్నలిస్టే.. అక్రిడేషన్ కార్డు ద్వారా సమావేశాలకి వెళితేనే మీకు సమాచారం అందుతుందా.. లేకపోతే మీకు అందదా.. అక్రిడేషన్ లేదు అని అవమానించిన వారికి.. ప్రతి జర్నలిస్టు ఆదిశక్తి లా ఉగ్రరూపం దాల్చి మీ జర్నలిజాన్ని చూపించండి..



# గిరిజనేతరుల అక్రమ కట్టడాలకు వ్యతిరేకంగా అఖిలపక్ష సమావేశం

## హాజరైన జనసేన పార్టీ నాయకులు



**అరకు (జనస్వరం) :** హుకుంపేట మండల కేంద్రంలో గిరిజ నేతరుల అక్రమ కట్టడాలకు వ్యతిరేకంగా, ఒకటి డబ్బాయి చట్టం పటిష్టంగా అమలు చేయలని ఆదివారం హుకుంపేట మండల కేంద్రంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జనసేన పార్టీ నాయకులు, జన సైనికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ మాజీ ఎంపీటీసీ సాయిబాబా దురియా, కార్యనిర్వాహన కమిటీ సభ్యుడు (అల్లూరి జిల్లా) సురేష్, రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే 1 బై 70 చట్టం పటిష్టంగా అమలు చేయాలని, గిరిజనేతరుల అక్రమ కట్టడాలను కూల్చి చేయాలని, అక్రమంగా ఎవరైతే చట్టానికి వ్యతిరేకంగా కట్టడాలు చేపట్టిన వారిపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. పాలకుల నిర్లక్ష్యం కారణంగా గిరిజనుల హక్కులను, చట్టాలను తుంగలో తొక్కుతున్నారని తెలిపారు. గిరిజనేతరుల అక్రమ కట్టడాలపై వైసిపి ప్రభుత్వం వైఖరి ఏంటో స్పష్టంగా చెప్పాలని ధ్వజమెత్తారు. గిరిజనుల కోసం జనసేన పార్టీ ఎల్లవేళలా అండగా నిలుస్తుందని తెలిపారు.

### చిల్లపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో
## కమిటీ సభ్యుల సమావేశం



**మంగళగిరి (జనస్వరం) :** పార్టీ మంగళగిరి నియోజకవర్గ కార్యాలయంలో నియోజకవర్గస్థాయిలో మంగళగిరి ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన ఎంపీటీసీ కమిటీ, మంగళగిరి, తాడేపల్లి, దుగ్గిరాల మండల కమిటీ సభ్యులం దరితో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో గ్రామ, బూత్ కమిటీలు ఏర్పాటు గురించి చర్చించారు. నియోజవర్గ స్థాయిలో పార్టీనీ ఏ విధంగా బలపరచాలి. మంగళగిరి నియోజకవర్గంలో జనసేన పార్టీ చేయబోయే.. జరగబోయే కార్యక్రమాలపై చర్చ జరిపారు. కార్యకర్తలకు శిక్షణ తరగతులు ఏర్పాటుపై చర్చ చేశారు. సోషల్ మీడియా సభ్యులకి అవగాహన తరగతులు, గ్రామాల్లో ఉన్న సమస్యలపై చర్చించారు. ఈ సమావేశానికి ఎంపీటీసీ అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతీరావు, మంగళగిరి మండల అధ్యక్షులు వాసా శ్రీనివాసరావు, తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు (ఎస్సార్), దుగ్గిరాల మండల అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బేతపూడి విజయ్ శేఖర్, గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కోమలి, మంగళగిరి నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు దాసరి శివ నాగేంద్రం, జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం కార్యదర్శి జంజనం వెంకట సాంబశివరావు (జేఎస్ఆర్), ఎంటీఎంసీ కమిటీ, మంగళగిరి, తాడేపల్లి, దుగ్గిరాల మండల కమిటీ సభ్యులు, మంగళగిరి నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### గౌరీ శంకర్ ఆధ్వర్యంలో
## నేతాజీ జయంతి వేడుకలు



**విజయవాడ, (జనస్వరం) :** స్థానిక 47వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షులు వెంపల్లి గౌరీ శంకర్ ఆధ్వర్యంలో డివిజన్ పార్టీ కార్యాలయంలో నేతాజీ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన వీరుడు నేతాజీ అని అన్నారు. నేతాజీ అస్థికలను భారత్ దేశానికి తీసుకు వచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కర్ణం దివాకర్ పడాల రాంబాబు వ్యాపారి వాసు కోగంటి ఝాన్సీ మొద్దని రామారావు ఇరు పిల్లి నగేష్ నూకరాజు సాంబయ్య ఫణి కుమార్ పాల్గొన్నారు.


## పేద కుటుంబానికి ఆర్థిక సాయం



**ఆముదాలవలస (జనస్వరం) :** సింగన్నపాలెం గ్రామంలో జనసేన నాయకులు కొల్ల. జయరాం, తులగాపు. మౌళి ఆధ్వర్యంలో, గ్రామ జనసేన నాయకులు సమక్షంలో చనిపోయిన పాడి. రామినాయుడు కుటుంబానికి జనసేన తరుపున రూ.24 వేలు ఆర్థిక సాయం అందజేశారు. భవిష్యత్‌లో తమ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, కిల్లాన. నరేష్, సిక్కోలు విక్రమ్ (ప్రాదేశిక. ఎంపీటీసీ) తులగాపు. తిరుపతి, రుద్ర, జోగి నాయుడు, భాస్కర్, ప్రదీప్, రాజేంద్ర, జనసైనికులు పాల్గొన్నారు.

# అనంతపురం నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ కోగటం భాస్కర్ రెడ్డి విమర్శలు చేయడం దారుణం

## జయరాం రెడ్డి




**అనంతపురం (జనస్వరం) :** పీఏసీ సభ్యులు జనసేన నాయకులు కొణిదల నాగేంద్రబాబు అనంతపురం జిల్లా పర్యటన విజయవంతమైందని అక్కస్సుతో అనంతపురం నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ కోగటం భాస్కర్ రెడ్డి విమర్శలు చేయడం దారుణం, హేయమైన చర్యగా భావిస్తున్నామని అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ జయరాంరెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ అనంతపురం నగరం మేయర్ వసీం నగరంలో అభివృద్ధి పరుగులు పెడుతుంది అంటున్నారు!! యాడాడ పరిగెత్తిందో.. ఎంత స్పీడ్‌తో పరిగెత్తుతాందో కొద్దిగా చూపించగలవా? డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి జనసేన పార్టీ జెండా అజెండా నీకు తెలదేమో గాని? రాష్ట్ర ప్రజలకు అనంతపురం పట్టణ ప్రజలకు స్పష్టంగా తెలుసన్నారు. నగరపాలక సంస్థకు మీరు మేయర్, డిప్యూటీ మేయర్ అయిన తర్వాత ఏరోజైనా అనంతపట్టం అభివృద్ధి గురించి సమీక్ష జరిపి, ప్రెస్ మీట్ పెట్టారా? లేదు నేడు స్పష్టంగా ఎక్కడ అభివృద్ధి చేశారో చెప్పగలరా? ఈ సందర్భంగా సూటిగా ప్రశ్నిస్తున్నామన్నారు. అనంతపురం నగరంలో స్థానిక సమస్యలతో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు.. మరీ ముఖ్యంగా తేలికపాటి వర్షాలకే డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల ఇండ్లల్లోకి నీరు వచ్చి మొన్ననే సోమనాథ్ నగర్, రజక కాలనీ ఈ ప్రాంతమంతా ముంపునకు గురై ప్రజలు ఇక్కట్లు పడ్డారు, ఇప్పటికైనా డ్రైనేజీ వ్యవస్థని మెరుగుపరిచారా? కేంద్ర ప్రభుత్వ నిధులతో క్లాక్ టవర్ పై ఓవర్ బ్రిడ్జి నిర్మిస్తున్నారు.. రాష్ట్ర ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించాలి, అందులో, ముఖ్యంగా నగర కార్పొరేషన్ రోడ్డు వైండింగ్లో తొలగించే భవనాలకి కంపెన్సేషన్ పే చేయాలి.. నగరపాలక సంస్థ కాంపెన్సేషన్ ఇవ్వలేకపోవడం వల్ల కొంతమంది హైకోర్టుకు వెళ్లి స్టేలు తెచ్చుకున్నారు వారికి కాంపెన్సేషన్ పే చేసి సర్వీస్ రోడ్లు సక్రమంగా నిర్మించ గలరా? అనంతపురం పట్టణ స్థానిక సమస్యల గురించి మీరు చర్చకు వస్తామంటే మేము సిద్ధంగా ఉన్నాం మీరు రాగలరా? మరొక మారు జనసేన పార్టీ గురించి కానీ, జనసేన నాయకులు గురించి గానీ అవాక్కులు చవాకులు పేలితే చూస్తూ ఊరుకోమని హెచ్చరిస్తున్నామన్నారు. మరీ ముఖ్యంగా నాగబాబు పర్యటన విజయవంతం చేసిన జనసేన నాయకులు కార్యకర్తలకు అనంతపురం పట్టణ ప్రజలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియేజేశారు.

# నారీస్వరం

## ఎస్సీ, ఎస్టీ 'సబ్' ప్లాన్ ?!

సామాజిక అణచివేత, ఆర్థిక దోపిడీ, అడుగడుగునా వివక్ష, సొంత భూమిలోనే పరాయి బతుకు తరతరాలుగా మారని ఎస్సీ,ఎస్టీల జీవన ముఖ చిత్రం. ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి, అభివృద్ధికి, ప్రత్యేకంగా నిధులు కేటాయించే విధానమే ఉప ప్రణాళిక (సబ్ ప్లాన్). ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి, సంక్షేమానికి బడ్జెట్ లో ప్రత్యేకంగా నిధులు కేటాయించడం ఈ సబ్ ప్లాన్ ఉద్దేశ్యం. ఈ సబ్ ప్లాన్ లోని 40 శాతం మూలధన నిధులు ఎస్సీ, ఎస్టీల మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేటాయించాలి ప్రతి ఆర్థిక సంవత్సరం బడ్జెట్లో ఎస్సీ, ఎస్టీల జనాభా ఆధారంగా 16 శాతానికి మించిన నిధులు కేటాయించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ లక్ష్యం. వారికి కేటాయించిన నిధులను వారి కొరకే ఖర్చు చేయాలి ఏ ప్రభుత్వమైనా ఆ నిధులు ఖర్చు చేస్తున్నారు కానీ ఏ ఉద్దేశ్యం కొరకు కేటాయించారో వాటి కొరకు ఖర్చు చేయటం లేదు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ప్రకారం ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో స్కూల్, కాలేజ్, టాయిలెట్, తాగునీరు, కమ్యూనిటీ హాల్, లైబ్రరీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు లాంటి మౌలిక సదుపాయాలు కల్పిన కోసమే 40 శాతం నిధుల్ని సబ్ ప్లాన్ కి కేటాయించాలి. మన దేశంలో 1975-76 మధ్య కాలంలో మొదటి ఎస్టీ సబ్ ప్లాన్ ప్రవేశ పెట్టిన ఘనత మాజీ ప్రధాని ఇందరాగాంధీ దే. 1979-80 మధ్య కాలంలో ఎస్సీ సబ్ ప్లాన్‌గా, 2013లో చట్టంగా మార్చారు. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పథకాల పేరిట, నవరత్నాల కోసం అంటూ ఖర్చు చేస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను మళ్లించి, నవరత్నాల కోసం ఖర్చు చేయటం సరైంది కాదు.. అసలు సబ్ ప్లాన్ ఉద్దేశ్యం కనుమరుగైంది ఎస్సీ,ఎస్టీ కాలనీల్లో మౌలిక సదుపాయాలకు ప్రభుత్వం ఖర్చు చేసింది శూన్యమే.

ఏపీ ప్రభుత్వం ఖచ్చితంగా సబ్ ప్లాన్ లక్ష్యానికి తూట్లు పొడిచి, దళిత సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం వినియో గించాల్సిన నిధులను పక్క త్రోవ పట్టించి ఇతర పథకాలకు ఖర్చు చేస్తున్నది. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ పథకానికి నిధుల కేటాయింపుల వరకే, ఆ నిధులు ఏ పథకాలకు ఖర్చు చేస్తున్నారో కూడా తెలియట్లేదు ఖర్చు చేయని నిధులను తర్వాతి ఏడాది కేటాయింపులకు జత చేయాలి. జత చేయడం అనేది లేదు. నిధుల మళ్ళింపును అడ్డుకునేందుకే ఉప ప్రణాళికల విధానా న్ని తెచ్చినా ఈ సబ్ ప్లాన్‌లో కూడా నిధుల మళ్ళింపు తప్పటం లేదు. చం ద్రబాబు ప్రభుత్వం సబ్ ప్లాన్ నిధులను పసుపు కుంకుమ పథకానికి మళ్ళిస్తే జగన్ రెడ్డి ప్రభుత్వం అమ్మ ఒడి, ఇతర చెల్లింపుల పేరుతో మళ్ళిస్తున్నారు. సబ్ ప్లాన్ కొరకు కేటాయించిన నిధులను పూర్తి స్థాయిలో ఆ సబ్ ప్లాన్ కోసం ఖర్చు చేయట్లేదు అనేది జగమెరిగిన సత్యం. ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి అంటే ఎస్సీ - ఎస్టీలను కార్పొరేషన్ రుణాలు అనే విధంగా మార్చేసిన ఘనత ప్రభుత్వాలదే.

వాడల్లో, కాలనీలలో శాశ్వత అభివృద్ధి ప్రయోజనాల కోసం కాకుండా రుణాల సబ్సిడీల ఎర చూపి బ్యాంకర్ల చుట్టూ రుణాల కోసం తిరుగుతున్న దుస్థితి. గత మూడున్నర దశాబ్దాలలో ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి కోసం కేటాయించే నిధులను జనాభా దామాషాని బట్టి ఇవ్వక పోగా, కేటాయించిన లక్షల కోట్లు అసలు ఖర్చు చేయలేదని, కాగ్ నివేదికలు చెపుతున్నా నిమ్మకు నీరెత్తినట్లు వుంది ఈ ప్రభుత్వం. దళితుల పథకాలకు కేటాయించిన కోట్లాది రూపాయలు వివిధ ఇతర పథకాలకు మళ్లిస్తూ, ఆ నిధులను ఖర్చు చేస్తూ దుర్వినియోగం అవుతు న్నాయి. ప్రభుత్వాలు ఎంతో ఘనంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దళితులకు, ఆదివాసీలకు అందనంత దూరంలో వుండి, విద్యా, ఉపాధి, ఉద్యోగ రంగాలలో వారి పట్ల నిర్లక్ష్యం చూపిస్తూనే ఎస్సీ, ఎస్టీలను కేవలం ఓటు బ్యాంక్‌గా మాత్రమే విలువ ఇస్తూ వారి సంక్షేమాన్ని విస్మ రిస్తున్నారనే చెప్పుకోవాలి. ఏదైనా చట్టం చేస్తే సరిపోదు. ఆ చట్టం అమలులో తీరు పై చిత్త శుద్ధి, అజమాయిషీ అవసరం.

- నారీస్వరం

(మొదటిపేజీ తరువాయి)

## ప్రభుత్వ ఆసుపత్రి అంటే ప్రజలు భయపడకూడదు




ప్రతి రోగినీ పలకరించి ఆసుపత్రిలో సౌకర్యాలపై ఆరా తీశారు. ఏడాది క్రితం సీటీ స్కాన్ యంత్రం చెడిపోయిన విషయాన్ని సిబ్బంది ద్వారా మనోహర్ తెలుసుకున్నారు. బ్లడ్ బ్యాంక్‌లో రక్త నిల్వలు తక్కువగా ఉన్న అంశాన్ని గుర్తించారు. గర్భిణులకు, బాలింతలకు అందించే పౌష్టికాహారం వివరాలు పరిశీలించారు. అనంతరం నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడుతూ "తెనాలి ప్రభుత్వ ఆసుపత్రిలో సర్దుబాటు చేయాల్సిన అంశాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. సుదూర ప్రాంతాల నుంచి పేషెంట్లు వస్తూనే ఉన్నారు. ఆయా ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడం దురదృష్టకరం. క్షేత్ర స్థాయిలో వసతులు ఏర్పాటు చేస్తే ఇంత దూరం ప్రయాణించాల్సిన అవసరం ఉండదు. సాధారణ కాన్పులకు కూడా ఆయా ప్రాంతాల్లో సౌకర్యాల మీద నమ్మకం లేక ఇంత దూరం వస్తున్నారు. ఇక్కడ వైద్యుల మీద ఒత్తిడి ఎక్కువగానే ఉంది. తెనాలి ఆసుపత్రికి ఒక గైనకాలజిస్ట్ అవసరం కూడా ఉంది. పారదర్శకంగా రోగులకు భరోసా నింపే విధంగా సేవలు అందించాల్సిన అవసరం ఉంది.

**అవసరం అయితే జనసేన ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం**

ఆసుపత్రిలో మరింత రక్త నిల్వలు అవసరం ఉంది. తెనాలి ప్రాంతంలో ట్రామా కేసులు, యాక్సిడెంట్ కేసులు అధికంగా ఉంటాయి. అప్పటికప్పుడు రక్తం అవసరం అయితే ఇబ్బంది అవుతుంది. గతంలో ఏ ఆసుపత్రికి అవసరం అయినా తెనాలి ఆసుపత్రి నుంచి ఇవ్వగలిగే పరిస్థితి ఉండేది. ఎప్పుడు రక్తం అవసరం ఉన్నా జనసేన పార్టీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తామని వైద్యులకు తెలియచేశాం. ఆసుపత్రిలో రక్తం కొరత ఉండకూడదు. సీటీ స్కాన్ యంత్రం పాడై ఏడాది గడచింది. ఇప్పటి వరకు కనీసం కొత్త యంత్రం ఏర్పాటుకు టెండర్లు కూడా పిలిచిన దాఖలాలు లేవు. రూ.500 అయినా పేదల మీద భారం పడుతుంది. ప్రభుత్వంలో ఉన్న పెద్దలు తక్షణం సీటీ స్కాన్ యంత్రం ఏర్పాటు చేయించాలి. రాబోయే రోజుల్లో నా వంతు మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తా.. సమస్యలు ప్రభుత్వంలో ఉన్న వారి దృష్టికి తీసుకువెళ్తా. కోవిడ్ సమయంలో అద్భుతంగా పనిచేసి పేదలకు సేవలు అందించిన సిబ్బందిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా" అన్నారు. అనంతరం.. కొలకలూరు గ్రామానికి వెళ్లారు. ఇటీవల మృతి చెందిన కొలకలూరు మాజీ సర్పంచ్ కాళిశెట్టి సోమయ్య కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బందారు. రవికాంత్, జిల్లా ఉపాధ్యక్షులు ఇస్మాయిల్ బేగ్, స్థానిక పార్టీ నేతలు పసుపులేటి మురళీ, తోటకూర వెంకట రమణారావు, జాకిర్ హుస్సేన్, ఎర్రు వెంకయ్య నాయుడు, దివ్వెల మధుబాబు, గుంటూరు కృష్ణమోహన్, కొల్లిపర రాంబాబు పాల్గొన్నారు.

## ప్రజలను మోసం చేయడంలో ఘనులు వైసీపీ నాయకులు

శ్రీనివాస్, రాయపాటి అరుణ, కీర్తన, మర్రెడ్డి శ్రీనివాస్, బాబురావు, జయరామిరెడ్డి, ఈశ్వరయ్య, మంజునాథ్ గౌడ్, పవన్, శ్రీకాంత్ రెడ్డి, ఉమేష్, బైరవ ప్రసాద్, చంద్ర శేఖర్, నాగేంద్ర, అబ్దుల్లా, బెస్త సీనా, శ్రీదేవి, రాధిక తదితరులు పాల్గొన్నారు.

**స్థానిక ప్రజలు, ప్రజా సంఘాల నుండి వినతులు స్వీకరించిన నాగబాబు**

అనంతపురం పర్యటనలో భాగంగా జరిగిన సమావేశాల్లో పాల్గొన్న నాగబాబుకి స్థానిక ప్రజలు, ప్రజా సంఘాల ప్రతినిధులు వివిధ సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలు అందజేశారు. నాగబాబు స్వయంగా వినతులు స్వీకరించి వాటిని పరిశీలించిన అనంతరం పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తామని బాధితులకు వెల్లడించారు.

**అనంతపురంలో నాగబాబుకి అశేష జన స్వాగతం..**

జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు కొణిదెల నాగబాబుకి అనంతపురంలో అశేష జన స్వాగతం లభించింది. కర్నూలు జిల్లా పర్యటన ముగించుకొని శనివారం సాయంత్రం అనంతపురం జిల్లాలోకి ప్రవేశించిన నాగబాబుకి జిల్లా సరిహద్దు నుంచే జనసైనికులు, వీర మహిళలు ఘన స్వాగతం పలికారు. దారి పొడవునా బాణసంచా, హారతులు, గజమాలలతో అనంతపురం కార్యకర్తలు ఆహ్వానం పలికారు.

**వీర మహిళా కార్యాలయం సందర్శించిన నాగబాబు**

అనంతపురం పర్యటనలో భాగంగా నాగబాబు ఆదివారం జనసేన పార్టీ వీర మహిళా కార్యాలయం సందర్శించారు. కార్యాలయంలో మహిళా సాధికారత కోసం చేపడుతున్న శిక్షణ కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# రాష్ట్రంలో చిచ్చుపెట్టే వ్యక్తిని కాను.... చక్కదిద్దేవాడిని

(మొదటిపేజీ తరువాయి)

ఉక్కు పరిశ్రమ వంటి సమస్యల మీద మాట్లాడండి, అంతేగాని ఇష్టానుసారం ప్రత్యేక రాష్ట్ర డిమాండ్లు పెడితే మాత్రం సహించేది లేదు. మా నేల.. మా భూమి అని గ్రామాలు చేయకండి. మేం కూడా ఇక్కడి వాళ్ళమే. భారతీ యులను. కాబట్టి మీ అవకాశవాద డిమాండ్లు ముందుకు తీసుకొచ్చి ప్రజలను మభ్య పెట్టకండి. నేను రాష్ట్ర యువతకు ఇదే కోరుతున్నాను. అవకాశవాద రాజకీయాలు చేసే వారి మాటలు వినకండి. కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టే వారిని జనసేన పార్టీ బలంగా ఎదుర్కొంటుంది. వేర్పాటు వాద ధోరణితో నాయకులు మాట్లాడితే నాలాంటి తీవ్రవాదిని చూడరు. అంత కోపంతో చెప్తున్నాను వినండి.

**సెక్యులరిజం పేరుతో మనోభావాలు గాయపరచ వద్దు**

కొందరు హేతువాదం పేరుతో హిందువుల మనోభావాలను ఇటీవల గాయపర చడం బాధిస్తోంది. సెక్యులరిజం పేరుతో నోటికి వచ్చినట్లు హిందూ దేవతల మీద, ఆలయాల మీద మాట్లాడటం సహేతుకం కాదు. స్వామి అయ్యప్ప గురించి, సరస్వతీ దేవి గురించీ ఇష్టారీతిన మాట్లాడి భక్తులను బాధ పెడుతున్నారు. కచ్చితంగా నేను సనాతన ధర్మాన్ని నమ్ముతాను. ఆచరిస్తాను. నేను సనాతన ధర్మాన్ని నమ్మి ఆచరించడం తప్పు కాదు.. వేరే మతాన్ని, దేవుళ్ళని కించపరిస్తే అది తప్పు అవుతుంది. అప్పుడు మాత్రమే నన్ను విమర్శించండి. ఇష్టానుసారం హిందూ దేవతలను, హిందూ ఆచారాలను, సంప్రదాయాలను పనిగట్టుకుని విమర్శించడం మానుకోవాలి. నాస్తికత్వం పేరుతో ఇతర మతాల మీద మాట్లాడటానికి భయపడే వారు సైతం హిందు ధర్మాన్ని, దేవతల మీద ఇష్టానుసారం మాట్లాడుతూ గొప్పవారిగా ఫీల్ అవుతున్నారు. ఇది మారాలి. ఎవరి దేవుడు.. ఎవరి ధర్మం వారికి గొప్ప,

**మీరు సెల్యూట్ చేసే నాయకుడికి మీ మీద నమ్మకం లేదు**

రాష్ట్రంలో శాంతిభద్రతలు బలంగా ఉండాలి. గట్టిగా ప్రశ్నించే వారిపై తప్పుడు కేసులు పెట్టి పరిస్థితి పోవాలి. గతంలో మానవ హక్కుల వేదిక ఇచ్చిన నివేదిక ప్రకారం ఒకప్పుడు పులివెందుల పోలీస్ స్టేషన్లో సీఐ, ఎస్.ఐ.లను కొట్టిన వ్యక్తి ఇప్పుడు రాష్ట్రంలోని శాంతి భద్రతలను కాపాడే నాయకుడు. కోడి కత్తితో పొడి పించుకుని ఆంధ్ర పోలీసులపై నాకు నమ్మకం లేదని చెప్పి తెలంగాణ వచ్చి ఓ ప్రఖ్యాత డాక్టర్ను కలిసి చికిత్స చేయించుకున్నాడా వ్యక్తి. ఆ రోజు వైద్యం చేసిన డాక్టర్‌కు ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ఛైర్మన్ పదవి ఇచ్చిన గొప్ప నాయకుడు ఇప్పుడు పాలకుడు. పోలీసులు సెల్యూట్ చేసి నాయకుడికి ఆంధ్ర పోలీస్ మీదనే. నమ్మకం లేదు అని ప్రకటించిన వ్యక్తి అనేది పోలీసులు గుర్తుంచుకోవాలి. నేరరహిత ఆంధ్ర ప్రదేశ్ జనసేన లక్ష్యం. బాబాయిని చంపి గుండెపోటు అని, కోడి కత్తితో పొడిపించుకొని పోలీసుల మీద నమ్మకం లేదు అని చెప్పే వ్యక్తిని కాదు. కచ్చితంగా శాంతి భద్రతలను కాపాడేందుకు బలంగా నిలబడతాం.

**యువతను మోసం చేసిన వైసీపీ నాయకులు సిగ్గుపడాలి.**

యువతకు ఎన్నో మాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక వారిని నిలువునా మోసం చేసిన వైసీపీ నాయకులు సిగ్గుపడాలి. రూ.5 వేలు నెలకు వచ్చే ఉద్యోగాలు ఇచ్చి అవి మా గొప్పతనం అని చెప్పుకుంటున్న వైసీపీ పెద్దలు తలదిం చుకోవాలి. తండ్రి శవం ఇంట్లో ఉండగానే సీఎం కుర్చీ కోసం ఆరాటపడి, రాచరిక పద్ధతిలో దాన్ని సొంతం చేసుకోవాలి అని నియంత ధోరణితో ఆలోచించే వ్యక్తి నుంచి యువతకు ఇంకేం దరోసా లభిస్తుంది. యువత అన్యాయం మీద తిరగబడకపోతే పుట్టబోయే తరాలు కూడా బానిసలుగా బతకడం ఖాయం. అలాగే రాష్ట్రంలో ఉన్న దివ్యాంగులకు ఆవేదనకు, ఆర్థత అక్కోకానికి జనసేన పార్టీ గళంలా పని చేస్తుంది. దివ్యాంగులు స్వయం శక్తితో, ఆర్థిక వృద్ధి సాధించేందుకు పటిష్టమైన ప్రణాళిక జనసేన పార్టీ చేస్తుంది. జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వం వస్తే దివ్యాంగులకు తోడ్పడే ఆర్థిక పథకాలు తప్పనిసరిగా ఉంటాయి. అలాగే వీర మహిళలు పారిశ్రామిక వృద్ధి సాధించేలా వారికి తగిన విధంగా తోడ్పాటు అందిస్తాం. యువతకు నేను చెప్పేది ఒక్కటే. ఎవరి మీదా వ్యక్తిగత ఆరాధన అధికంగా చేయకండి. తప్పు చేస్తే ముఖం మీద చెప్పండి కచ్చితంగా దాన్ని సరిదిద్దుకుంటాం. 'ఇటీవల నేను ప్రధాని నరేంద్ర మోడీతో మాట్లాడినప్పుడు ఏ ఫిర్యాదు ఇచ్చారు.. ఏం మాట్లాడారని సకల శాఖ మంత్రి సజ్జల తెగ ఆరాటం చూపించారు. కచ్చితంగా ఈసారి మాత్రం ప్రధానిని కలిసినప్పుడు కచ్చితంగా రాష్ట్రంలో హిందూ ఆలయాలు ధ్వంసం గురించి ఫిర్యాదు చేస్తాను.

**ఏ వ్యూహం అయినా రాష్ట్రం కోసమే**

ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం జనసేన పార్టీ రాజకీయ వ్యూహాలు ఉంటాయి. ఎలాంటి వ్యూహమైనా నాకు వదిలేయండి. కచ్చితంగా రాష్ట్ర అభివృద్ధికి, భవితకు సంబంధించిన వ్యూహాలు నేను రచిస్తాను. ఈ రాష్ట్రానికి ఏది మంచిదో అదే జరుగుతుంది. పార్టీ నిర్మాణం గురించి చాలామంది చాలా రకాలుగా మాట్లాడుతున్నారు. రాత్రి వేళ పెరుగు తోడు వేస్తే.. అది ఉదయం నాటికి పెరుగుగా మారుతుంది. ప్రతి దానికి సమయం కావాలి. అలాంటిది గొప్ప ఆశయంతో పెట్టిన పార్టీ నిర్మాణం అంత తేలిక కాదు. ఒకే ఆశయంతో ఉన్న బలమైన వ్యక్తుల సమూహం కావాలి. లేడికి లేచిందే పరుగులా నేను ఇప్పటికి ఇప్పుడు ముఖ్యమంత్రి అయిపోవాలని పార్టీ పెట్టలేదు. ఒక్కోటి మెల్లగా జరుగుతుంది. మీరు మీ పని నిజాయితీగా చేసుకొని ముందుకు వెళ్ళండి. నా కుటుంబాన్ని వదిలేసి ప్రజలే కుటుంబంగా భావించి వచ్చాను. జీవితాంతం ప్రజల కోసం ఒక కూలీగా మారి పని చేయడానికి సిద్ధంగా ఉన్నాను. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కచ్చితంగా అద్భుతంగా ఉంటుంది నాకు నిలబడండి.. ఎక్కడికి వెళ్ళం.. పెద్ద అవిజయం వచ్చినా బలంగా నిలబడిన వాళ్ళం. ఇక్కడి ప్రజల్లోనే, ప్రజల వెన్నంటి ఉంటాం. చాలామంది నన్ను చాలా రకాలుగా మాట్లాడుతారు.. ఒకసారి కమ్యూనిస్టు అంటాడు.. మరోసారి మార్క్సిస్టు అంటాడు. నాకు నిలకడ లేదని మాట్లాడిన వారు ఉన్నారు. ముందుగా నేను మానవతావాదిని. నా ప్రజల అవసరాల కోసం మారే మధ్యస్థవాదిని. నాకు ప్రత్యేక అజెండాలు ఏమీ ఉండవు. ప్రజలే అజెండా వారికి జరిగే మంచి మాత్రమే నా అజెండా. నాది 5. ఏళ్లకు ఒకసారి మారే ఎన్నికల ఐడియాలజీ కాదు. వచ్చే భావితారాల కోసం ఆలోచించే 25 ఏళ్ల ఐడియాలజీ, సంఖ్యా బలం లేని అణగారిన కులాలకు బలంగా నిలబడాలని భావించే ఆలోచన విధానం. పూర్తిస్థాయి అవగాహనతో మాట్లాడే నైజం. దీనిని వ్యక్తులు రకరకాలుగా మాట్లాడిన పెద్దగా దానిని పట్టించుకోను.

**30 ఏళ్లకు ఒకసారి తరం, ఆలోచన విధానం మారుతుంది.**

ఆంత్రపాలజిస్టులు చెప్పిన మాటలు ప్రకారం ప్రతి 30 ఏళ్లకు ప్రజల ఆలోచన విధానం మారుతుంది. 1970 దశకం తర్వాత భారతీయ దొరతనం వచ్చింది. మేమే గొప్ప.. మాదే అధికారం అనే భావన వచ్చింది. అలాంటి పరిస్థితులు నేటికీ ఉన్నాయి. మళ్లీ తరం మారాలి. భవిష్యత్తు గురించి ఆలోచించే గొప్ప ఆలోచన విధానం ఉన్న భావితరం రావాలి. కాంగ్రెస్ పార్టీ మీద పోరాడిన లోక్ నాయక్ జయ ప్రకాష్ నారాయణ్, రామ్ మనోహర్ లోహియా, నాని ఫాల్కివాలా, స్వామి వివేకానందుడు, నారాయణ గురు వంటి గొప్ప వ్యక్తుల స్ఫూర్తి జనసేనకు మూలం, చట్టాన్ని పూర్తిగా గౌరవించే వ్యక్తిని. మొన్నటి వరకు కొందరు వ్యక్తులు వారాహి ఎలా తిరుగుతుందో చూస్తాం చేస్తామంటూ పెట్రేగిపోయారు. వేలకోట్లు, ఎకరాలు దోచేసి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దుర్వినియోగం చేసిన మీకే అంత నోరు ఉంటే... చట్టాన్ని పూర్తిగా గౌరవించే వ్యక్తిగా నాతో గొడవ పెట్టుకో... నేను క ఏంటో చూపిస్తా..

**మహా మనుషులకు పురస్కారాలు రావడం సంతోషం**

కేంద్రం ప్రకటించిన పద్మ పురస్కారాలు వచ్చిన వారికి నా తరపున, జనసేన తరఫున హృదయపూర్వక అభినందనలు. గొప్ప వ్యక్తులకు, పురస్కారాలు వచ్చాయి. సంకురాత్రి చంద్ర శేఖర్ గొప్ప సేవకులను, పరిశోధకులను ఎంపిక చేశారు. గౌరవం దక్కాల్సిన వ్యక్తులకు వీటిని ఎంపిక చేసిన కేంద్ర పెద్దలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను. దేశవ్యాప్తంగా ఉన్న అద్భుతమైన వ్యక్తులకు తగిన గౌరవం ఇవ్వడం, వారిని సన్మానించుకోవడం ముదావహం" అన్నారు..

## ఉత్తరాంధ్ర ద్రోహులు ధర్మాన, బొత్స : జనసేన పార్టీ నాయకులు ఆదాడ మోహనరావు



**విజయనగరం (జనస్వరం) :** విద్యాశాఖ మంత్రివర్యులు బొత్స సత్యనారాయణపై జనసేన నాయకులు ఆదాడ మోహనరావు విరుచుకుపడ్డారు. గణతంత్ర దినోత్సవం నాడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్రం విభజన ప్రక్రియ రాజ్యాంగ విరుద్ధంగా జరిగిందని,దానికి కొందరు అప్పటి నాయకులు కొందరు రాష్ట్రానికి ద్రోహం చేశారని అన్న మాటలకు, హుటాహుటిన బొత్స సత్యనారాయణ మీడియా సమావేశం ఏర్పాటు చేసి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలను చేశారు.. ఈ వాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం ఉదయం ఆదాడ మోహనరావు పత్రికా సమావేశం ఏర్పాటుచేసి ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ను అభివృద్ధి కోసం కాకుండా మీ స్వాలాభాల కొసం,మీ రాజకీయ ఎదుగుదల కోసం, ఆస్తులను పెంచుకొని,దాచుకోవడం కోసం మీరు పాటు పడ్డారే తప్పా.. ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం మీరేమి చేయలేదని,కనీసం ఒక్క పరిశ్రమ గానీ, యువతకు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించటంలో పూర్తిగా విఫలమయ్యారని, ఉత్తరాంధ్ర ద్రోహులు మంత్రులు ధర్మాన ప్రసాద్, బొత్స సత్యనారాయణపై విరుచుకుపడ్డారు. కనీసం రాజ్యాంగంపై అవగాహన లేని, రాజకీయ సన్నాసులు మీరేనని ఏద్దేవా చేశారు. గుమ్మడికాయ దొంగ అంటే భుజాలు తడుముకున్న నాయకుడు బొత్స సత్యనారాయణ, నీతికి, నిజాయితీ మారుపేరైన పవన్ కళ్యాణ్ ను అనే అర్హత మీకు లేదని, మీ తాటాకు చప్పుళ్లకు జనసేన బెదిరేది లేదని, ఇకపైన అవాక్కులు చవాకులు వాగితే జనసేన చూస్తూ ఊరుకొదని.. హెచ్చరించారు. సమావేశంలో జనసేన నాయకులు రేగిడి లక్ష్మణ రావు, త్యాడ రామకృష్ణారావు(బాలు) పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ చీటిని చించేశారు

### కేతంరెడ్డి వినోద్ రెడ్డి

**నెల్లూరు సిటీ (జనస్వరం) :** నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 253వ రోజున 54వ డివిజన్లో వెంకటేశ్వరపురం శ్రీవాణి స్కూల్ ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికీ వెళ్ళిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను అధ్యయనం చేసి అండగా నిలబడతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు సిటీ ప్రజలు రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిపించిన మాజీమంత్రి, ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ పరిస్థితి తలచుకుంటే హాస్యాస్పదంగా ఉందన్నారు. మూడేళ్ళు మంత్రి గా ఉండి కూడా నియోజకవర్గంలో ఏమాత్రం అభివృద్ధి అనేదే చేయకుండా కేవలం మూడు కాలువల



బినామీ కాంట్రాక్టుల కోసం పేద ప్రజల ఇళ్ళు పగలగొట్టడంతో నియోజకవర్గంలో వైసీపీ పరిస్థితి కుక్కలు చింపిన విస్తరి మాదిరి అయిపోయిందని ఎద్దేవా చేశారు. 2014 ఎన్నికల తర్వాత 2019 ఎన్నికల ముందు గెలవబోయేది తానే అనే ధీమా ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ లో కనిపించిందని కానీ ఇప్పుడు 2024 ఎన్నికల ముందు గెలుపు ధీమా కాదు కదా కనీసం వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ వస్తుందో రాదోనన్న అభద్రతాభావం కనిపిస్తోందన్నారు. అందుకే ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ తనకు అవకాశం దొరికినప్పుడల్లా వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేది తానేనని, ఎమ్మెల్యే టికెట్ తనకే అనే ప్రచారం చేసుకుంటున్నారని, తన పరి స్థితి అంతలా దిగజారిపోయిందని అన్నారు. రేపటి ఎన్నికల్లో వైసీపీ తరఫున అనిల్ కుమార్ యాదవ్ పోటీ చేసినా లేదా ఇంకెవరైనా పోటీ చేసినా కూడా జనసేన పార్టీ చేతిలో చిత్తుచిత్తుగా ఓడిపోవడం ఖాయమని, నెల్లూరు సిటీ ప్రజలు వైసీపీ చీటీ చించేశారని, ఎప్పుడు ఎన్నికలు జరిగినా తమను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని, పవన్ కళ్యాణ్‌పై ప్రజలు చూపుతున్న ఆదరణ పవనన్న ప్రజాబాటలో స్పష్టంగా కనిపిస్తోందని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలిపారు.
ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**వలేటివారిపాలెం, (జనస్వరం) :** రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబానికి చెందిన ఎండ్లూరి సింగయ్య అనారోగ్యం కారణంగా పోకూరు బస్టాండ్ సెంటర్లో చిన్నబంకు పెట్టుకుని చాక్లెట్లు, బిస్కెట్లు అమ్ముకొని జీవనం సాగిస్తుండేవాడు. హఠాత్తుగా గుండె పోటు రావడంతో వైద్యశాలకు వెళ్ళేలోపే మరణించడం జరిగింది. ఈ సంఘటనపై చలించిన డా,,మహిధర్ నాయుడు వెంటనే శింగయ్య కుటుంబానికి జనసైనికుల ద్వారా రూ10,000 ఆర్థిక సాయాన్ని అందించారు. గతంలోనూ కరోనా సమయంలో వలేటివారిపాలెం మండలం మొత్తం పేద కుటుంబాలకు ఐదురకాల కూరగాయలను పంపిణీ చేశారు. ఆయన ధాతృత్వాన్ని గ్రామస్తులు కొనియాడారు. ఎండ్లూరి రమేష్, బాలు, పుల్లయ్య భూషణం, రాంబాబు, అబ్రహం తధితరులు పాల్గొన్నారు.

# జనసేన అధినేత పేరిట ప్రత్యేక పూజలు



**వీరఘట్టం, (జనస్వరం) :** శ్రీకాకుళం జిల్లా, పాలకొండ నియోజక వర్గం, వీరఘట్టం మండలం, నడుకురు గ్రామంలో జనసేనపార్టీ ఆధ్వర్యంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మత్స. పుండరీకం మాట్లాడుతూ వారాహి అంటే దుష్టులను శిక్షించేదని అర్థం అందుకే వైస్సార్సీపీ నాయకులు భయపడుతున్నారు. దుష్ట శిక్షణ శిష్ట రక్షణ అది పవన్ కళ్యాణ్ చేసే వారాహి బస్ యాత్రతో సాధ్యం అవుతుందని పుండరీకం తెలిపారు. ఉభయ తెలుగు రాష్ట్రాల బంగారు భవిష్యత్తు కోసం జనసేన పోరాటం చేస్తుందని తెలంగాణలో కొండగట్టులో వారాహి వాహనానికి పూజ జరిగిన సమావేశంలో ఇక్కడ ప్రత్యేక పూజా జరి పామని, అదేవిధంగా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేపట్టబోయ వారాహి బస్ యాత్ర విజయవంతం కావాలని అభయ ఆంజనేయ స్వామి కోరుకు న్నామని మత్స. పుండరీకం తెలిపారు. చింత గోవర్ధన్, కలిపిల్ల సింహచలం, వాన కైలాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రా అభివృద్ధి - జనసేనతోనే సాధ్యం

### జనసేన నాయకులు మనుబోలు గణపతి



**నెల్లూరు (జనస్వరం) :** సర్వేపల్లి నియోజకవర్గం, లింగాయపాలెం గ్రామంలో ఇంటింటికి జనసేన కార్యక్రమం జరిగింది. ఆంధ్రా అభివృద్ధి జనసేనతోనే సాధ్యం కార్యక్రమంలో భాగంగా ముత్తుకూరు మండలంలోని లింగాయపాలెం గ్రామంలో జనసేన పార్టీ మండల నాయకులు కరపత్రాలు పంచుతూ పార్టీ సిద్ధాంతాలను, జనసేన పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే అభివృద్ధి ప్రస్థా నాన్ని వివరిస్తూ ఈ కార్యక్రమం కొనసాగింది. గ్రామస్థులు మాట్లాడుతూ వైసీపీ పాలనపై అసంతృప్తిగా ఉన్నామని ఈ సారి సార్వత్రిక ఎన్నికల్లో తమ మద్దతు జనసేన పార్టీకే అని తెలియజేసారు. ఈ కార్యక్రమం జనసేన పార్టీ నెల్లూరు జిల్లా కార్యదర్శి, ముత్తుకూరు మండల అధ్యక్షుడు మనుబోలు గణపతి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కాళహస్తి గిరిధర్, తాండ్ర శ్రీను, శశివర్ధన్ పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు

**కైకలూరు (జనస్వరం) :** కొండగట్టు అంజన్న, ధర్మపురి లక్ష్మీనరసింహ క్షేత్రాల్లో ప్రజా పోరాట యాత్రకు సంబంధించిన ఎలక్షన్ వాహనం “వారహి” మరియు యాత్రకు సంబంధించిన వాహనాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించినందుకు సంసిద్ధమైన జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కి సంఘీభావంగా కైకలూరు నియోజకవర్గం ముదినేపల్లి మండలం జనసేన నాయకులు, జనసైనికులు శ్రీ అభయ ఆంజనేయస్వామి వారి దేవస్థానం నందు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జనసేనాని పవన్ కళ్యాణ్‌కి వెన్నంటూ ఉంటూ రాబోయే ఎన్నికల్లో అధికారం దిశగా అడుగులు వేస్తున్న పవన్ కళ్యాణ్‌కి ప్రజల కోసం పోరాడేలా మరింత బలం చేకూరాలని ప్రజల మన్నెలను పొందడానికి ప్రతి నియోజకవర్గం ప్రతి గ్రామంలో జనసేన పార్టీకి బలం చేకూరేలా ఆ ఆంజనేయ స్వామి వారి అశీసులు ఉండాలని ఆయనకి తోడుగా మేము ఉంటామన్నారు. అని అయన ఆంధ్ర రాష్ట్ర మొత్తం ప్రజా పోరాట యాత్ర ద్వారా క్షేమంగా ప్రజల్లో తిరగాలని ముదినేపల్లి మండలం నాయకులు, జనసైనికులు కోరారు. ముదినేపల్లి మండలం అధ్యక్షులు వీరంకి వెంకయ్య, ఉమ్మడి కృష్ణ జిల్లా సంయుక్త కార్యదర్శి వేల్పూరి నానాజీ, వీర మహిళ కేశన సంజన, కైకలూరు నియోజకవర్గం జనసేన నాయకులు మోటేపల్లి ఆంజ నేయ ప్రసాద్, వర్రే హనుమాన్, పోకల కృష్ణ, నాగ ఆంజనేయులు, జనసైనికులు యర్రంశెట్టి శివ, అంబుల భారత్, రమ ణ, సుదాబత్తుల సాయిష్, బోయిన వాసు, నాని, వెంకన్న మండలం జనసైని కులు, నియోజకవర్గం ప్రజలు పాల్గొన్నారు.



# జనసేనాని వారాహి యాత్ర చరిత్ర సృష్టిస్తుంది

### గుర్రాన అయ్యులు

**విజయనగరం (జనస్వరం) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేపడుతున్న వారాహి యాత్ర చరిత్రలో నిలిచిపోయే ఘట్టమని జనసేన నాయకుడు గురాన అయ్యలు అన్నారు. పవన్ కళ్యాణ్ చేపట్టనున్న వారాహి యాత్ర విజయవంతం కావాలని కోరుకుంటూ.. మంగళవారం ఉదయం శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి కోవెలలో గురాన అయ్యలు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వారాహి యాత్రను ఆపేందుకే వైసీపీ ప్రభుత్వం జీవో నెంబర్ 1ను తీసుకు వచ్చిందని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం నియంతలా వ్యవహరిస్తోందన్నారు. పవన్‌కు ఉన్న ప్రజాదరణను చూసి వైసీపీ నాయకుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయన్నారు. పవన్ వారాహి వాహనాన్ని అడ్డుకోవాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని హెచ్చరించారు. ప్రజలే పవన్ కళ్యాణ్‌ను ముందుకు నడిపిస్తారని చెప్పారు. ఏపీ ప్రజలను మిగిలిన రాష్ట్రాల



ప్రజలు జాలిగా చూస్తున్నారని తెలిపారు. రాజకీయ దొంగలు ప్రజల భవిష్యత్‌ను దోచుకుంటున్నారని విమర్శించారు. ఏపీలో ప్రతీ పౌరుడిపై లక్ష రూపాయల అప్పు ఉందన్నారు. ఏపీ రాజకీయాల్ని మార్చే సామర్థ్యం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కే ఉందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం పవన్ వల్లే సాధ్యమవుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి కాటం అశ్విని, జన సేన యువ నాయకులు కొయ్యాన లక్ష్మణ్ యాదవ్,లోపింటి కళ్యాణ్, రవీంద్ర, హుస్సేన్ ఖాన్, సురేష్, రామకృష్ణ, కులదీప్, పవన్ కుమార్, ఏంటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ వారాహితో రాష్ట్రం నడిబొడ్డున కదం తొక్కారు

- **వారాహి ఎన్నికల ప్రచార యాత్రతో వైసిపి పతనాన్ని శాసిస్తుంది**
- **విజయవాడ నడిబొడ్డున పశ్చిమ నియోజకవర్గం నుంచి వారాహి యాత్ర ప్రారంభమైంది**
- **పవన్ కళ్యాణ్ యాత్రతో వైసిపి నేతల్లో వణకు పుడతుంది**

**విజయవాడ, (జనస్వరం) :** పవన్ కళ్యాణ్ వారాహితో రాష్ట్రం నడిబొడ్డున కదం తొక్కారని, దీంతో వైసీపీ పతనం ఆరంభమైయిందని జనసేన



పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, విజయవాడ నగర అధ్యక్షులు, పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ అన్నారు. బుధవారం తన కార్యాలయం నుంచి ఆయన మాట్లాడుతూ మా అధ్యక్షులు వారాహి ఎన్నికల ప్రచార యాత్రతో వైసిపి పతనాన్ని శాసిస్తుందనీ, వారాహి ఏవిధంగా రోడ్ల మీద తిరుగుతుందని వైసిపి నాయకులు బింకాలు పోయారనీ, ఇప్పటికైనా మీ కారు కూతలు మానుకోవాలని తెలిపారు. మీలాంటి కుక్కలు, నక్కలు, అడ్డ గాడిదలను ప్రజలు తరమి కొడతారని, విజయవాడ నడిబొడ్డున పశ్చిమ నియోజకవర్గం నుంచి వారాహి యాత్ర ప్రారంభమైందని, సమాచారం తెలిసిన కొద్ది సమయంలోనే వేలాది మంది పార్టీ కార్యకర్తలు, అభిమానులు తరలి వచ్చారని, అడుగడుగునా అధినేతకు పుష్పాభిషేకాలతో ఘన స్వాగతం పలికారని, పవన్ కళ్యాణ్ యాత్రతో వైసిపి నేతల్లో వణకు పుడతుందనీ, ఈ కార్యక్రమానికి సహకరించిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలని మహేష్ అన్నారు.

# ప్రభుత్వ భూములు ఆక్రమించుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**బనగానిపల్లి (జనస్వరం) :** కొలిమిగుండ్ల మండలంలో ప్రభుత్వ భూములను యదేచ్ఛగా కబ్జా చేస్తున్న ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని మండల తాసిల్దార్ ఆల్ఫ్రెడ్ కి బనగానపల్లె నియోజకవర్గం జనసేన నాయకుడు భాస్కర్ ఆధ్వర్యంలో కొలిమిగుండ్ల మండలం జనసేన నాయకులు పెద్దయ్య, పృథ్వి లతో కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ మండలంలో కొందరు ఆక్రమణదారులు యథేచ్ఛగా ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని బహిరంగంగా భూములు చదును చేస్తున్నారని ప్రభుత్వ అధికారులు వారిని నిలవరించకపోతే భవిష్యత్ తరాల అవసరాలకు ప్రభుత్వ భూములు గజం స్థలం కూడా లేకుండా చేస్తారని కావున వాటపై తాసిల్దార్ చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో జనసేన పార్టీ తరఫున పోరాటం చేయాల్సి ఉంటుందన్నారు. కొండ ప్రాంతాలలో జింకలు, నెమల్లు, ఇతర వన్యప్రాణులు జీవిస్తున్నాయని వాటి భవితవ్యం ప్రశ్నార్థకం గా ఉందని పరిరక్షించాల్సిన బాధ్యత ఉందని, అక్రమ దారులకు నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకోవాలని కొలి మిగుండ్ల తాసిల్దార్ ఆల్ఫ్రెడ్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. జనసేన నాయకులు పెద్దయ్య, పృథ్వి, అవుకు మండల నాయకులు అజిత్ రెడ్డి, జనార్ధన్ జనసైనికులు ప్రతాప్, నారాయణ, మద్దిలేటి, ఏసన్న, కొత్త బోయిన నారాయణస్వామి, కళ్యాణ్, మోహన్ పాల్గొన్నారు.



## జనసేన డివిజన్‌పై అధికారుల అక్కసు..
### దీక్షకు దిగిన కార్పోరేటర్ పీతల మూర్తి యాదవ్



**విశాఖపట్నం (జనస్వరం) :** గ్రేటర్ విశాఖ పరిధిలో జనసేన పార్టీ గెలుచు కున్న 22వ డివిజన్ పట్ల అధికారులు పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారంటూ పార్టీ కార్పోరేటర్ పీతల మూర్తి యాదవ్ జీవీఎంసీ వద్ద దీక్షకు దిగారు. మౌలిక వసతుల కల్పన, రహదారుల మరమ్మతులు వ్యవహారంలో తన డివిజన్‌ను అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నది మూర్తి యాదవ్ ఆరోపణ. డివిజన్ ప్రజలు జనసేన పార్టీకి ఓటేశారన్న అక్కసుతో అధికార పార్టీ అండతో అధికారులు సమస్యల పరిష్కారంలో చొరవ చూపడం లేదని తెలిపారు. డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న సమస్యలు ప్రదర్శిస్తూ దీక్ష చేపట్టారు. శాంతియుతంగా దీక్ష చేపట్టిన మూర్తి యాదవ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. విషయం తెలుసుకున్న పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పోలీస్ స్టేషన్ కి చేరుకుని సంఘీభావం తెలిపారు. జీవీఎంసీ కమిషనర్ తీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏకపక్షంగా వ్యవహరిస్తున్న పోలీసులు, అధికారులపై న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు.

### విశాఖ ఉక్కు ప్రజాగర్జన మహాసభకు
## సంఘీభావంగా జనసేన ర్యాలీ




**విశాఖపట్నం (జనస్వరం) :** విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 30వ తేదీన క్రిష్ట గ్రౌండ్‌లో నిర్వహించ తలపెట్టిన ప్రజాగర్జన మహాసభ జయ ప్రదం చేయాలంటూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో భారీ సంఘీభావ ర్యాలీ నిర్వ హించారు. గంగవరం రిహాబిలేషన్ ప్రాంతంలో వీధి వీధినా తిరుగుతూ విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను చాటారు. జీవీఎంసీ ఫ్లోర్ లీడర్, జనసేన పార్టీ కార్పోరేటర్ దల్లి గోవిందరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం నిర్వహించిన ఈ ర్యాలీలో విశాఖ ఉక్కు పోరాట కమిటీ నేతలు డి.వి. రమణా రెడ్డి, డి.ఆదినారాయణ, రాజశేఖర్, అయోధ్య రాము, కె.ఎస్.ఎస్. రావులతో పాటు విశాఖ ఉక్కు కార్మికులు, జనసైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొ న్నారు. విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు అంటూ నినదించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు సీహెచ్ ముసలయ్య, బంక సాయికుమార్, రవీంద్ర కనకేశ్వర రావు, కిదిరి సత్యనారాయణ, మేక శాలనీ, జ్యోతిరెడ్డి, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మైనింగ్ పై జనసేన పోరాటం

**అవనిగడ్డ (జనస్వరం) :** అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలో అక్రమ బుసక తవ్వకాలపై జనసేన పార్టీ పోరుబాట పట్టింది. సి.ఆర్.జెడ్. పరిధి, నదీ పరివాహక చట్టం, వాల్టా చట్టాలను ఉల్లంఘనలకు పాల్పడుతూ స్థానిక అధికార పార్టీ నేతల అండతో కృష్ణా నదీలో అక్రమ తవ్వకాలు సాగుతున్నాయి. మోపిదేవి మండలం ఉత్తర చిరువోల్లంక వద్ద సాగుతున్న అక్రమ బుసక తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని పలు సందర్భాల్లో జనసేన నాయకులు అధికారులకు విన్నవించారు. మైనింగ్ మాఫియా రాత్రిళ్లు యంత్రాలు పెట్టి మరీ నిబంధనలకు తూట్లు పొడుస్తూ బుసక తవ్వేస్తున్నారు. విషయం తెలుసుకున్న జనసేన నియోజకవర్గ నాయకులు శనివారం తవ్వకాలు సాగుతున్న ప్రాంతాన్ని పరిశీలించారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, అధికారులు అక్రమార్కులతో కుమ్మక్కై దోచుకుంటున్నారని ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఆరోపించారు. సంబంధిత అధికారులు అక్రమ తవ్వకాలపై తక్షణం చర్యలు తీసుకోని పక్షంలో హైకోర్టులో రిట్ దాఖలు చేసి అక్రమ తవ్వకాలను అడ్డుకుంటామని హెచ్చరించారు. అక్రమ తవ్వకాలకు కొమ్ముకాసే అధికారులను విడిచిపెట్టేది లేదని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు లీగల్ సెల్ నాయకులు బాసు నాంచారయ్య నాయుడు, జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, పార్ట నాయకులు బచ్చు వెంకటనాథ్, పూషడపు రత్న గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతి బలమైనది
### ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జ్ రెడ్డి అప్పలనాయుడు



**ఏలూరు, (జనస్వరం) :** భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతి బలమైనదని జనసేన పార్టీ ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జ్ అన్నారు.ఏలూరు జిల్లా జనసేన పార్టీ కార్యాలయం లో 74 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నగర కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్ అధ్యక్షత వహించారు. ముందుగా జనసేన పార్టీ నాయకులు రాఘవయ్య చౌదరి, మాజీ ఎమ్మార్వో గుబ్బల నాగేశ్వరరావు, బి.ఆర్.అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. అనంతరం రెడ్డి అప్పల నాయుడు జెండా వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ బి.ఆర్. అంబేద్కర్ సారథ్యంలో భారత దేశ రాజ్యాంగ నిర్మాణంలో ప్రపంచంలోనే అతి బలమైన రాజ్యాంగాన్ని నిర్మించి ఆరోజు ఉన్న పరిస్థితులకు అనుకూలంగా విభిన్నమైన ఒక చట్టం దుర్మార్గమైన ప్రభుత్వాలు ముఖ్యమంత్రులు లేదా కేంద్ర ప్రభుత్వంలో ఉన్నటువంటి వారు ఆ చట్టాలను కాలరాస్తు బలమైన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ పాలకులు వారికి అనుకూలంగా మార్చుకుంటున్నారన్నారు. తెల్ల దొరల పాలన నుండి విముక్తి పొంది, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందనే భ్రమలో ఈ దేశ ప్రజలు జీవిస్తున్నారు.. కానీ నేడు దేశంలో డా.బి.ఆర్. అంబేద్కర్ రాసిన రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ నేటి నల్లజాతి పాలకులు నియంత పాలన అందిస్తున్నారు. ఒక పక్కన ప్రజా సమస్యల మీద అవగాహన చేసుకొనే ప్రతిపక్షాలకు హక్కుని లేకుండా చేయడం దానికి అనుగుణంగా జీవో నెం.1నీ తీసుకురావడం సరైన విధానం కాదని ప్రభుత్వంపై రెడ్డి అప్పల నాయుడు మండిపడ్డారు. ఎన్నికైన ప్రజాప్రతినిధులు, ప్రజల హక్కు కాలరాస్తు ప్రజల సంపదను కొల్లగొడుతూ వారి స్వేచ్ఛ స్వాతంత్రం లేనటువంటి పరిస్థితిని తీసుకొస్తున్నారన్నారు. ప్రజా సంఘాలు, ప్రతిపక్షాలు, మేధావి వర్గాలు నాయకులు విద్యార్థులు న్యాయవ్యవస్థ గాని రాజ్యాంగం గురించి మాట్లాడే పరిస్థితి లేదన్నారు. రాష్ట్ర ప్రజానీకానికి జనసేన పార్టీ తరఫున జనసైనికులకు వీర మహిళలకు మెగా అభిమానులకు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి ప్రజలకు మరో పోరాటంలో ప్రజలందరూ సిద్ధం కావాలని భారత రాజ్యాంగాన్ని బి.ఆర్.అంబేద్కర్ ఇచ్చినటువంటి భారత రాజ్యాంగాన్ని కాపాడుకొని ఈ సంపదను ప్రజలకు అందే విధంగా మనం నిరంతరం పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ గుప్తా,ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్,పల్లి విజయ్, కోశాధికారి పైడి లక్ష్మణరావు, అధికార ప్రతినిధి అల్లు సాయి చరణ్, కార్యదర్శి కందుకూరి ఈశ్వరరావు,ఎట్రించి ధర్మేంద్ర, బొత్స మధు,కూర్మా సరళ, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జనసేన రవి, వీర మహిళలు తుమ్మపాల ఉమాదుర్గ, కోలా సుజాత, గన్నవరపు ప్రియారాణి, దుర్గా బి. తదితరులు పాల్గొన్నారు.

## క్వారీ గోతులు నుండి ప్రజల ప్రాణాలను కాపాడండి
### జనసేన నాయకులు వబ్బిన శ్రీకాంత్



**పెందుర్తి (జనస్వరం) :** 88 వార్డ్, నరవ గ్రామంలో గల క్వారీ గోతులు ప్రమాదకరంగా తయారయ్యి ఎటువంటి హెచ్చరిక బోర్డు లేకపోవడం వలన ప్రజలు మరణిస్తున్నారని కావున వెంటనే ప్రజలకు ప్రమాదకరమైన ప్రదేశం అనే హెచ్చరించేలాగా బోర్డులు ఏర్పాటు చేయాలని పెందుర్తి మండల తహసిల్దార్ ఆనంద్ ను కలిసి జనసేన పార్టీ స్థానిక నాయకులు శ్రీకాంత్ గారు వినత పత్రం ఇవ్వడం జరిగింది. సమస్యను వివరిస్తూ గత కొన్ని సంవత్సరాలు క్రితం ఇష్టానుసారంగా నరవ కొండ ప్రాంతంలో క్వారీ తవ్వడం వలన లోతైన గోతులు ఏర్పడి, గోతుల్లో నీరు చేరి ఇప్పుడు చాలా ప్రమాదకరమైన స్థితిలో ఏర్పడ్డాయని, నాలుగు రోజుల క్రితం యువకుడు ఈతకని దిగి మరణించడం జరిగిందన్నారు. గతంలో కూడా ఇదే విధంగా ఆ ప్రదేశంలో ఒక వ్యక్తి మరణించడం జరిగిందని కావున దయచేసి ప్రజలకు తెలిసేలాగా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, రాత్రి సమయంలో అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా క్వారీలు జరపడం వలన ఆ ప్రదేశం భవిష్యత్తులో ఎటువంటి అభివృద్ధికి ఉపయోగపరం కాకుండా ఉంటాయి దీనివల్ల ప్రభుత్వానికి ఆస్తి నష్టం మరియు గ్రామ అభివృద్ధికి ఆ ప్రదేశం నిరుపయోగంగా మారుతుందని, వెంటనే ఇటువంటి క్వారీలు జరుపుకుండా ఉండడం కోసం వీలైనంతవరకు కంచి ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందన్నారు. మండల ప్రభుత్వ అధికారులు ఆ ప్రదేశానికి వచ్చి రెగ్యులర్గా మోనిటరింగ్ చేసినట్లయితే అక్రమదారుల ఆగడాలు అరికట్ట వేయవచ్చు తప్పకుండా మీరు నరవ గ్రామం పై ప్రత్యేకమైన దృష్టి వహించమని కోరడం జరిగింది, తాసిల్దార్ వివరణ ఇస్తూ రోజు రోజుకి మీయొక్క గ్రామంలో అక్రమ దారుల ఆగడాలు ఎక్కువవుతున్నాయన్నారు. గ్రామ సమస్యలపై ప్రత్యేకమైన దృష్టి పెడతానని, అక్రమాలు జరిపిన వ్యక్తులు మీ గ్రామస్తులవడం వలన మేము పట్టుకోవడానికి కొంత టైం పడుతుందని, మీ గ్రామ ప్రజలు సహాయ సహకారాలు అందిస్తే అక్రమ దారులను త్వరగా పట్టుకొని శిక్షించవచ్చని, ఒక పూట త్వరలోనే గ్రామాన్ని సందర్శిస్తారని బదులు ఇవ్వడం జరిగింది.

## రాయచోటి కలెక్టరేట్ ఎదుట విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు




### జనసేనపార్టీ మద్దతు

**రాయచోటి (జనస్వరం) :** అఖిల భారత కమ్యూనిస్ట్, సి.పి.ఐ, ఏఐటీయూసీ, వారు చేపట్టిన నిరసన నిరాహార దీక్ష శిబిరానికి జనసేనపార్టీ తరపున మద్దతు కోరగా సంఘీభావం తెలిపారు. జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రవేటికరణను వ్యతిరేకిస్తూ గతంలో జనసేన డిజిటల్ క్యాంపైన్ ద్వారా విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు, అని లోకసభ సమావేశాల్లో వైసీపీ ఎంపీల భాధ్యతను గుర్తు చేయడం జరిగింది. అదేవిధంగా వైసీపీ పాలకులు రాష్ట్ర ప్రజలను ఒక అవకాశం కోరి 151 అసెంబ్లీలు, 23 లోకసభ సీట్లు ప్రజలు నుంచి మద్దతు తీసుకుని ప్రభుత్వ పరిపాలనా విధానం చేతకానితనంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజా అవసరాలకు అనుగుణంగా సంక్షేమ అభివృద్ధి పథకాలను పక్కన పెట్టారు. అధికారాన్ని అడ్డు పెట్టుకుని ప్రజలకు అనోవసరమైన పథకాల పేరుతో లక్షలాది కోట్ల రూపాయలు అప్పులు చేసి నవరత్నాల పథకాల పేర్లతో ప్రజలకు కొండంత ఆశలు కల్పించి, అరకొర అభివృద్ధి పనులు చూపిస్తూ వారి వ్యక్తిగత స్వార్ధ స్వప్రయోజనాలు రాజకీయ లబ్ధికోసమే తప్ప ఈ రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వ పెద్దలకు, పాలకులకు తాకట్టు పెట్టిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, రాజంపేట ఎంపీ, పార్లమెంట్ ప్యానెల్ స్పీకర్ మిదున్ రెడ్డి, వైసీపీ ఎంపీలదే అని ప్రశ్నించారు. విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రవైటీకరణను ఆపేంత వరకూ ఇటువంటి ఉద్యమాలను ఉదృతం చేస్తామని వైసీపీ పాలకుల చేతకానితనాన్ని ప్రజలు ముందు పెడతామని హెచ్చరించారు. రాయచోటి అసెంబ్లీ జనసేన ఇంచార్జ్ షేక్ హసన్ భాష, జిల్లా కార్యక్రమాల సభ్యుడు షేక్ రియాజ్, మస్తాన్, నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వం గణతంత్ర స్ఫూర్తిని దెబ్బతీస్తోంది
### కేతంరెడ్డి వినోద్ రెడ్డి

**నెల్లూరు సిటీ (జనస్వరం) :** జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 254వ రోజున 54వ డివిజన్లో వెంకటేశ్వరపురం దర్గా వీధిలో జరిగింది. ఈ ప్రాంతంలో ప్రతి ఇంటికీ వెళ్ళిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను అధ్యయనం చేసి అండగా నిలబడతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరికీ 74వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారతదేశానికి రాజ్యాంగం అమలు కావడంలో రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కృషి ఎనలేనిదన్నారు. నేడు దేశ ప్రజలు ప్రజాస్వామ్యబద్ధంగా స్వేచ్ఛగా బ్రతుకుతున్నారంటే దానికి కారణం మన రాజ్యాంగమన్నారు. కానీ నేడు మన రాష్ట్రంలో తమ అడ్డగోలు విధానాలతో, చీకటి జీవోలతో వైసీపీ ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తోందని, ప్రజల స్వేచ్ఛను హరిస్తోందన్నారు. వైసీపీ ప్రభుత్వానికి గణతంత్ర దినోత్సవం జరిపే నైతికత లేదన్నారు. రాష్ట్రంలో దెబ్బతిన్న రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడే శక్తి పవన్ కళ్యాణ్ అని, ప్రజలందరి ఆశీస్సులతో పవనన్న ముఖ్యమంత్రి కానున్నారని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలిపారు. స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఫ్లెక్సీల నిషేధంపై జనసేన చిల్లపల్లి శ్రీనివాసరావు విజయం



**మంగళగిరి (జనస్వరం) :** ఇటీవల కాలంలో ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్లాస్టిక్ ఫ్లెక్సీలు నిషేధం అంటూ ఒక సభా ముఖంగా ప్రసంగించడం తెలిసిందే. ఈ విషయం పై ఆంధ్రప్రదేశ్ ప్రింటర్స్ అసోసియేషన్ సభ్యులు జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గం ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావుని కలిసి వారి సమస్యను జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్ళమని, ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా ప్లాస్టిక్ ఫ్లెక్సీలు నిషేధం అనీ ప్రకటించడం మాకు చాలా బాధాకరంగా ఉందని, దాదాపు 10 లక్షల కుటుంబాలు ఈ రంగం పైన ఆధారపడి జీవిస్తున్నామని కనీసం మాకు కొంత సమయం ఇస్తే బాగుంటుందని, ఇప్పుడు అర్ధాంతరంగా వ్యాపార ఆపేస్తే మా బతుకులు రోడ్డు పాలవుతాయని ఎలాగైనా ఈ సమస్యను పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకెళ్లి జనసేనపార్టీ తరపున మాకు, మా కుటుంబాలకు అండగా నిలవాలని కోరడం జరిగింది. ఈ సమస్యపై స్పందించిన చిల్లపల్లి శ్రీనివాసరావు మీ సమస్యను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తారని వాళ్లకి భరోసా ఇవ్వటమే కాకుండా నా వంతు సాయంగా నేను మీకు అండగా ఉంటానని హైకోర్టు లాయర్ తో మాట్లాడి అసోసియేషన్ సభ్యులు చేత హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయటం జరిగింది. హైకోర్టులో పిటిషన్ ను పరిశీలించి న్యాయస్థానం అసోసియేషన్ సభ్యులకు కొంత ఉపశమనం ఇచ్చే విధంగా తీర్పు ఇవ్వటం జరిగింది. నిషేధం ప్లాస్టిక్ ఫ్లెక్సీలు మాత్రమే పరిమితం చేస్తూ పివిసి ఫ్లెక్సీలు జోలికి వెళ్లొద్దని ప్రభుత్వానికి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఫ్లెక్సీ ప్రింటర్లను రోడ్డున పడవేస్తున్న జీవో నెంబర్ 65 పివిసి ఫ్లెక్సీలకి వర్తించదని హైకోర్టు తెలిపింది. తదుపరి విచారణ ఫిబ్రవరి 22కి వాయిదా వేసింది. దీంతో ఫ్లెక్సీ ప్రింటర్లకు ఊరట లభించింది. మా సమస్యకి మా వెంట ఉండి పోరాడినందుకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కి, మంగళగిరి ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావుకి అసోసియేషన్ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసి హర్షం వ్యక్తం చేశారు. ఫ్లెక్సీల నిషేధంపై ఏపీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు. భాగస్వాములకు నోటీసులివ్వకుండా ఎలా నిర్ణయం తీసుకుంటారని, పరిశ్రమపై వేలాది మంది వ్యాపారులు, కార్మికులు ఆధారపడి ఉన్నారు. నిషేధం విషయంలో చట్ట నిబంధనలకు లోబడి వ్యవహరించలేదు. దుందుడుకుగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. న్యాయ సమీక్షకు వస్తే విధానపరమైన నిర్ణయాల్లో కోర్టులు జోక్యం చేసుకుంటున్నాయని ఆరోపిస్తున్నారు. ఫ్లెక్సీలు నిషేధించే క్రమంలో చట్ట నిబంధనలకు లోబడి ప్రభుత్వం వ్యవహరించలేదు. ఓవెన్, పీవీసీ ఫ్లెక్సీలకు ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులు వర్తించవని స్పష్టం చేసిన ఏపీ హైకోర్టు.

## జనసేనలోకి సీనియర్ జర్నలిస్ట్ రామ మోహన్ రావు



**ఏలూరు (జనస్వరం) :** పత్రిక రంగంలో 30 ఏళ్ల అనుభవం కలిగి, పలు పెద్ద, చిన్న తరహా పత్రికలతో పాటు, పలు ఛానేళ్ళల్లో పనిచేసి, కొల్లేరు టుడే, గ్రామీణ కచేరి మాస పత్రికల వ్యవస్థాపక సారధి, నవ భూమి దినపత్రిక ఏలూరు ప్రతినిధి నెయ్యి కాపుల రామ్మోహన్ రావు జనసేన నియోజకవర్గ ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు గురువారం జనసేన కండువా కప్పి జనసేన పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జనసైనికుడు రామ్మోహన్ రావు మాట్లాడుతూ రాజకీయాలలో నిబద్ధత కలిగిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు విధి విధానాలకు ఆకర్షితుడై జనసేన ఏలూరు నియో జకవర్గ ఇంచార్జ్ ఏలూరులో రెడ్డి అప్పల నాయుడు ఏలూరు నియోజకవర్గంలో అన్ని వర్గాలను ఏగతాటిపైకి తీసుకువచ్చి, పార్టీ అధినేతకు విధేయుడై, పార్టీ కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ, ఏలూరు నియోజకవర్గంలో పార్టీ ని గ్రామస్థాయి నుండి, కార్పొరేషన్ స్థాయి వరకు పటిష్టపరుస్తూ, చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై జనసేన పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సైనికులు, పాత్రికేయులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## తాడిపత్రిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**తాడిపత్రి (జనస్వరం) :** 74 గణతంత్ర దినోత్సవ సందర్భంగా తాడిపత్రిలో జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాల నందు జనసేన నాయకులు, రాష్ట్ర చిరంజీవి యువత తరపున కార్యక్రమం చేయడం జరిగింది. విద్యార్థులకు ఆటలపోటీలు పెట్టారు. గెలిచిన వారికి మెడల్స్, గిఫ్టులు రాష్ట్ర చిరంజీవి యువత పట్టణ అధ్యక్షులు, జనసేన నాయకులు ఆటో ప్రసాద్ గారు ఇవ్వడం జరిగింది. ఆయన మాట్లాడుతూ తెల్లదొరల పాలన నుండి విముక్తి పొంది, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందనే భ్రమలో ఈ దేశ ప్రజలు జీవిస్తున్నారు.. కానీ నేడు దేశంలో డా. బి.ఆర్.అంబేద్కర్ రాసిన రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ నేటి నల్లజాతి పాలకులు నియంత పాలన అందిస్తున్నారు. ఎన్నికైన ప్రజా ప్రతినిధులు, ప్రజల హక్కు కాలరాస్తు ప్రజల సంపదను కొల్లగొడుతూ వారి స్వేచ్ఛ స్వాతంత్రం లేనటువంటి పరిస్థితిని తీసుకొస్తున్నారన్నారు. నేటి విద్యార్థులే రేపటి పౌరులు అని చెప్తూ దేశ అభివృద్ధి యువత చేతులోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల టీచర్లు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

**రాజుపాలెంలో :**

రాజుపాలెం మండలం జనసేన పార్టీ కార్యాలయం వద్ద 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జండా వందన కార్యక్రమం జరిగింది. రాజుపాలెం మండల జనసేన పార్టీ అధ్యక్షులు తోట నరసయ్య జండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమనికి ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి యర్రంశెట్టి రామకృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేసి గణతంత్ర దినోత్సవం విశేషాల గురించి ఈ సందర్భంగా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాజుపాలెం మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు బత్తుల హనుమంతరావు, జనసేన నాయకులు గ్రంధి సదాశివ రావు, మండల ప్రధాన కార్యదర్శి కేదారి రమేష్, కార్యదర్శి తమ్మిశెట్టి మహేష్, సంయుక్త కార్యదర్శి చెవుల ఆంజనేయులు, రాజుపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు నారపుశెట్టి కోటేశ్వరరావు, జనసేన పార్టీ నాయకులు పగడాల నరసింహా రావు, పెమ్మా రమేష్ మరియు జనసైనికులు పాల్గొన్నారు.



### సత్య సాయి అనాధాశ్రమంలో
## నిత్యావసర సరుకులు అందజేత



**నెల్లూరు (జనస్వరం) :** పడమటిపాలెం గ్రామానికి చెందిన జనసేన నాయకులు అడబాల దొరబాబు పుట్టినరోజు సందర్భంగా మొగలి కుదురు సత్య సాయి అనాధాశ్రమ0లో నిత్యావసర సరుకులు అందజేశారు. సత్య సాయి మాట్లాడుతూ జనసేనాని స్ఫూర్తితో జనసేవ కార్యక్రమమ0లో భాగంగా నిత్యావసర సరుకులు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పంచదార చినబాబు, తదితరులు పాల్గొన్నారు.

## వీరఘట్టం గణతంత్ర దినోత్సవ వేడుకలు



**పాలకొండ (జనస్వరం) :** మండలంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నడు కురు గ్రామములో 74 వ గణతంత్ర దినోత్స వం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మత్స పుండరీకం మాట్లాడుతూ మన భారత దేశంలో 1950 వ జనవరి 26న భారత రాజ్యాంగం వచ్చింది. స్వాతంత్రం 1947 ఆగస్టు 15 లో వచ్చినప్పటికీ కూడా మన భారతదేశానికి రాజ్యాంగబద్ధమైనటువంటి పరిపాలన సాగే విధంగా లేకపోవటం వల్ల 1950లో భారత రాజ్యాంగపరంగా చట్టాన్ని జనవరి 26 భారతీయ జాతీయ జెండాను ఎగరవేస్తూ ఉన్నాము. మన భారతదేశానికి మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, గాంధీజీ, నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, మరియు చాలామంది నాయకులు పాల్గొని మనకు ఈ రోజున స్వేచ్ఛ కల్పించినటువంటి రోజు గణతంత్ర దినోత్సవం. మన ఆంధ్రప్రదేశ్‌లో మారుమూల ప్రాంతమైన ఆది వాసిలు నివసించే గిరిజన ప్రాంతంలో గాని, మైదాన ప్రాంతాల్లో ఇప్పటికీ బ్రిటిష్ పరిపాలన లాగే ఉంది. రాజ్యాంగం కల్పించిన చట్టాలు ఉల్లంఘిస్తూ రాష్ట్రంలో వైస్సార్సీపీ పరిపాలన సాగుతుంది. కావున మన హక్కులను మన చట్టాలను మనం కాపాడుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఆంధ్రప్రదేశ్ కి నిజమైన గణతంత్ర రావాలంటే రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీని అధికారం లోకి తీసుకురావాలని, పవన్ కళ్యాణ్‌ని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింత గోవర్ధన్ నాయుడు, కంటు రాంబాబు, కింజంగి సాయి, వాన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## శింగరాయకొండలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**శింగరాయకొండ, (జనస్వరం) :** జనసేన పార్టీ ఆధ్వర్యంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుక సందర్భంగా శింగరాయకొండ మండలంలోని శానంపూడి గ్రామంలో చిన్న పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. ఇందుకు జనసేన పార్టీ నాయకుడు దండె ఆంజనేయులు సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు యన్నం రాము, రాణా ప్రతాప్, రాజేంద్ర సాయి, శీలం సాయి, కుమార్, రాజు, గోపి, అనుమాలశెట్టి కిరణ్, గుంటుపల్లి శ్రీను, జనసైనికులు పాల్గొన్నారు.

### గుడివాడ పట్టణ జనసైనికులకు
## ప్రభుత్వ ప్రశంస పత్రం

**గుడివాడ (జనస్వరం) :** కృష్ణాజిల్లా గుడివాడ పట్నంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న గుడివాడ పట్టణ జన సైనికులు మాచర్ల రామకృష్ణ (ఆర్కే) కు గణతంత్ర దినోత్సవం సందర్భంగా కృష్ణాజిల్లా కలెక్టర్ రంజిత్ భాష, సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ జాషువా చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కార్ ప్రశంస పత్రాన్ని అందజేసి అభినందనలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అనే నినాదంతో డొక్కా సీతమ్మ స్ఫూర్తితో పవన్ కళ్యాణ్ ఆదర్శంతో మా టీం చేస్తున్న సేవా కార్యక్రమాలకు అభినందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేత ప్రశంస పత్రం అందుకోవడం చాలా సంతోషకరంగా ఉందని తెలియజేశారు. గుడివాడ పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న మా టీమ్ ని ప్రోత్సహిస్తున్న గుడివాడ పట్టణ ప్రజలు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారికి, పోలీసువారికి, ప్రభుత్వ అధికారులకు, మీడియా వారికి అలాగే సేవా కార్యక్రమాలకు నాకు సపోర్ట్ చేస్తున్న అందరికీ శిరస్సు వంచి నమస్కారాలు తెలియజేసుకుంటున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ మీరా షరీఫ్, అయ్యప్ప, చరణ్, మట్టా జగదీష్, సురేష్, ఆర్కే వారియర్స్ పాల్గొన్నారు.



WWW.JANASWARAM.COM

జనస్వరం

## పవన్ కళ్యాణ్ పై అవాకు చవాకులు వాగుతుంటే చూస్తూ ఊరుకునేది లేదు : రేగిడి లక్ష్మణరావు




**విజయనగరం (జనస్వరం) :** పవన్ కళ్యాణ్‌ని సన్నాసి అన్నా నువ్వు నీకన్నా ఈ ఉత్తరాంధ్రలో సన్నాసి ఎవడు బొత్స అంటూ జనసేన నాయకులు రేగిడి లక్ష్మణరావు అన్నారు. 30, 40 సంవత్సరాలు రాజకీయ అనుభవం ఉన్నటువంటి బొత్స, ధర్మాన, గుడివాడ కుటుంబాలు ఉత్తరాంధ్రాన్ని ఎలా ఉద్ధరించారో చెప్పాలి? ఎన్ని పరిశ్రమలు తీసుకొచ్చారో చెప్పాలి? ఎంతమంది యువతకి ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలి? ఇప్పుడు ఉత్తరాంధ్ర పై మొసల కన్నీళ్లు పెడుతున్నారు. ఉత్తరాంధ్ర కావాలని ఒకడు ఉద్యమం చేస్తానంటాడు ఇంకొకడు ప్రత్యేక పార్టీ పెడతానంటారు. ఇంకొకడు ఐటి మినిస్టర్‌గా ఉంటూ దావోసు నుండి ఐటీ మేనేజ్మెంట్ ని ఉత్తరాంధ్రకే తీసుకొస్తానంటాడు. ఇలా ఉత్తరాంధ్ర ప్రజల్ని రాయలసీమ ప్రజల్ని మోసగిస్తూ తమ పద్దాలు గడుపుకుంటున్న కొందరు స్వార్థపూరితమైన రాజకీయ నాయకులు అందులో మొదటి వరుసలో బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఒకరు ఇతను ఎన్ని పార్టీలు మారడో అతనికే తెలియదు ఛిత్త శుద్ధి లేని నాయకుడని అన్నారు. ప్రజలని రాష్ట్రాలని దేశాలని విభజించి పాలించడం బ్రిటిష్ వాళ్ళకే సాధ్యం అనుకున్నాం కానీ వాళ్ళని మించిపోయి ఈ రోజున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ నాయకులు వైఎస్ఆర్ పార్టీ నాయకులు తయారవడం జరిగింది. మూడుసార్లుగా మినిస్టర్ అయినటువంటి బొత్స సత్యనారాయణ తన నియోజకవర్గాన్నే ఉద్ధరించలేని నాయకుడు ఉత్తరాంధ్ర నే ఉద్ధరిస్తాడట అని హేళన చేశారు. చీపురుపల్లి నియోజకవర్గంలో చీపురుపల్లి నడిబొడ్డులో ఉన్నటువంటి దళితుల ఎస్సీ స్మశానాన్ని ఐఎంజి జగనన్న ఇల్లు కాలనీలకి కేటాయించడంలోనే బొత్స సత్యనారాయణ రాజకీయం ఈ నియోజకవర్గ దళితులకు అర్థమవుతుంది. మెరకముడిదాం మండలం మెరక ముడిదాం గ్రామంలో దళితులకు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన 450 కుటుంబాలకు ప్రత్యేక స్మశాన వాటిక స్థలం కేటాయించాలని ఎన్నో ధర్నాలు ఎన్నో ఉద్యమాలు ఎన్నో వినతి పత్రాలు ఇచ్చిన స్పందించలేని మంత్రి బొత్స సత్యనారాయణ, స్పందించలేని మెరకముడుదాం మండల జడ్పిటిసి విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ చిన్న శ్రీను వీళ్ళ ఉత్తరాంధ్ర ని ఉద్ధరించేదని అన్నారు.

## ఎస్సీ, ఎస్టీల నిధులు పక్కదారి పట్టాయి

### కేతంరెడ్డి వినోద్ రెడ్డి

**నెల్లూరు సిటీ (జనస్వరం) :** జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 256వ రోజున 54వ డివిజన్లో వెంకటేశ్వరపురం అంబేద్కర్ కాలనీ గణపతి వీధిలో జరిగింది. ఈ ప్రాంతంలో ప్రతి ఇంటికీ వెళ్ళిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను అధ్యయనం చేసి అండగా నిలబడతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు, ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ నిధులు ప్రక్కదారి పట్టాయన్నారు. ఎస్సీ ఎస్టీలు ఎక్కువగా నివసించే ప్రాంతాలు, గ్రామాల్లో రహదారుల నిర్మాణం, ఇళ్ళ నిర్మాణం, మౌళిక సదుపాయాల కల్పన చేయాల్సి ఉండగా నిధులు ఏమైయ్యాయో చెప్పలేని స్థితిలో వైసీపీ ప్రభుత్వం ఉందన్నారు. ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ల ద్వారా 10 లక్షల రూపాయల వరకు సబ్సిడీ రుణాలు ఇవ్వాల్సి ఉండగా ఆ రుణాలను ఇచ్చిన దాఖలాలే లేవని దుయ్యబట్టారు. ప్రభుత్వం ఇచ్చే ఉచిత పథకాల డబ్బును కార్పొరేషన్ నిధులు, సబ్ ప్లాన్ నిధుల్లో చూపిస్తూ ఎస్సీ ఎస్టీలను ఘోరంగా ఈ ప్రభుత్వం మోసం చేస్తోందన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో మౌళిక వసతుల కల్పన సక్రమంగా జరగాలంటే పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావలసిందే అని అన్నారు. పవనన్న ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ల ద్వారా 10 లక్షల రూపాయల సబ్సిడీ రుణాలను అర్హులందరికీ క్రమం తప్పకుండా ఏ ఏటికాయేడు అందిస్తామన్నారు. ప్రతిభ కల్గి పది మందికి ఉపాధి చూపగల ప్రాజెక్టును రూపొందించే యువతకు తిరిగి చెల్లించాల్సిన అవసరం లేకుండా పవనన్న ప్రభుత్వంలో తలా ఒక్కొక్కరికి 10 లక్షల రూపాయల పెట్టుబడి సాయం అందిస్తామని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వాల్మీకి బోయల స్థితిగతుల అధ్యయనం కొరకు ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిటీని ఖండిస్తున్నాం




**అనంతపురం (జనస్వరం) :** వాల్మీకి బోయల స్థితిగతుల అధ్యయనం కొరకు ఏర్పాటు చేసిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి శామ్యూల్ ఆనంద్ కుమార్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ ను ఖండిస్తున్నామని అనంతపురం జిల్లా జనసేన నాయకులు పత్రికా ముఖంగా తెలియజేశారు. వాల్మీకులను మోసం చేసే రకంగా కార్యచరణ చేస్తే రాయలసీమలో అత్యధిక ఎమ్మెల్యేలను గెలిపించినటువంటి వాల్మీకి బోయలు వైసీపీ ప్రభుత్వాన్ని కూల దోస్తామని హెచ్చరించారు. జనసేన పార్టీ నాయకులు జిల్లా అధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, రాప్తాడు ఇంచార్జ్ పవన్ కుమార్, జయమ్మ ఈ పత్రికా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సమయంలో వాల్మీకి బోయిలను ఎస్టీ జాబితాలకు చేరుస్తానని మొదటి అసెంబ్లీ సమావేశాల్లోని వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలోకి చేరుస్తానని చెప్పిన వ్యక్తి సీఎం జగన్మోహన్ రెడ్డి. కేంద్ర ప్రభుత్వం దగ్గరికి వెళ్లి ఆంధ్ర రాష్ట్ర సమస్యల పైన అనేక విజ్ఞాపన పత్రాలు సమర్పిస్తుంటారు కదా.. వాటిలో వాల్మీకి బోయల సమస్యల మీద మీరు ఒక్కటైనా కూడా విజ్ఞాపన పత్రాన్ని ఇచ్చారా ??? జగన్ రెడ్డి అడిగినా అడగకపోయినా కేంద్ర ప్రభుత్వమునకు మద్దతు తెలుపుతుంటారు.. కదా మరి ఎందుకు వాల్మీకి బోయిల సమస్యలను కేంద్రం పెద్దల దగ్గర ప్రస్తావించలేకపోతున్నారు. వైసీపీకి చెందిన ఎంపీలు కేంద్ర పెద్దల దగ్గర వాల్మీకి బోయల అంశపై ఎందుకు ఒత్తిడి తీసుకురాలేక పోతున్నారు. గడచిన మూడున్నర సంవత్సరాలలో వాల్మీకి బోయల సమస్యలు గుర్తుకు రాలేదు. కేంద్ర ప్రభుత్వమునకు సమర్పించిన విజ్ఞాపన పత్రాలలో ఈ వైసీపీ ప్రభుత్వానికి వాల్మీకి బోయల సమస్యలు ఎందుకు గుర్తుకు రాలేదు ఎలక్షన్లకు సంవత్సరం ముందర మీరు వేసిన ఏకసభ్య కమిషన్ చూస్తా ఉంటే కాలయాపన కోసమే అని మాకు అనిపిస్తా ఉందన్నారు. ఇప్పుడు వేసిన శామ్యూల్ కమిటీ ఏక సభ్య కమిషన్ వాల్మీకి బోయల బతుకుల్ని కాలరాయడానికా అని జనసేన పార్టీ ద్వారా ఈ వైసీపీ ప్రభుత్వాన్ని అడుగుతున్నాం. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి సుబ్రహ్మణ్యం కమిషన్ పేరిట వాల్మీకి జీవితాలను మోసం చేస్తే, ఇప్పుడు జగన్ మోహన్ రెడ్డి శామ్యూల్ కమిషన్ పేరిట వాల్మీకి బోయల బతుకుల్ని కాలరాసేలా కనిపిస్తున్నాడు. నిజంగా వాల్మీకి బోయల బతుకులు తెలియాలంటే రాయలసీమ ప్రాంతంలో ఉన్నటువంటి గ్రామాల్లో సందర్శించి చూడండి వాల్మీకి బోయల బతుకులు ఏ రకంగా ఉన్నాయి వారి జీవన విధానం ఏ రకంగా ఉంది. కులవృత్తి లేక కొన్ని వేల కుటుంబాలు వలసలు వెళ్తున్నారు. ఒకసారి ఆలోచించండి ఉపాధి లేక పొట్టకూడి కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లినటువంటి బతుకులుని ఒకసారి వెలికి తీయండి. ఎంతో ఉన్నత చదువు చదివి ఉద్యోగాలు లేక కూలి పని చేస్తున్నటువంటి నిరుద్యోగులు బతుకులను ఒక్కసారి బయటికి తీయండి, వేటకు వెళుతూ జీవనం సాగిస్తున్న వాల్మీకి బోయల బతుకులు ని ఒకసారి గమనించండి అని జనసేన పార్టీ ద్వారా డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా తీవ్ర వెనుకబడిన ఒక సామాజిక వర్గం అభ్యర్థనను మన్నించి వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలోకి చేర్చేరకంగా ఈ ప్రభుత్వం కార్యచరణ రూపొందించాలని జనసేన పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, రాప్తాడు నియోజకవర్గం ఇంచార్జ్ సాకే పవన్ కుమార్,జిల్లా సంయుక్త కార్యదర్శి విజయలక్ష్మి, బుక్కరాయసముద్రం మండల అధ్యక్షుడు ఎర్రిస్వామి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రతి ముగ్గురిలో ఒకరికి పింఛన్ ఎత్తేశారు

### కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు సిటీ (జనస్వరం) :** జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 257వ రోజున 53వ డివిజన్లో వెంకటేశ్వరపురం పోస్టాఫీసు వీధి లో జరిగింది. ఈ ప్రాంతంలో ప్రతి ఇంటికీ వెళ్ళిన కేతంరెడ్డి ప్రజల సమస్యల ను అధ్యయనం చేసి అండగా నిలబడతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో తిరుగుతుంటే పింఛన్ పోగొట్టుకున్న బాధితులు ఎక్కువగా కనిపిస్తున్నారని అన్నారు. గతంలో పింఛన్ తీసుకునే ప్రతి ముగ్గురు అర్హుల్లో ఒకరికి సహేతుక కారణాలు లేకుండా ఇప్పుడు పింఛన్ ఎత్తేసారని అన్నారు. ఆఖరికి దివ్యాంగులకు కూడా తొలగించారని, ప్రతి ఒక్కరు తమ గోడుని వెళ్లబోసుకుంటున్నారని అన్నారు. వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులకు తమ స్థితిని బట్టి పింఛన్ ఇచ్చే పరి స్థితిలో వైసీపీ ప్రభుత్వం లేదని, పవనన్న ప్రభుత్వంలో అర్హులందరికీ పింఛన్ ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలన మారితేనే తప్ప అభివృద్ధి చెందదు

### వంగ లక్ష్మణ్ గౌడ్



**నాగర్ కర్నూలు (జనస్వరం) :** బిజినపల్లి మండలం అల్లిపుర్ గ్రామంలో వంగ లక్ష్మణ్ గౌడ్ పాదయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులతో కలిసి, జనసైనికులతో కలిసి, పాదయాత్రగా గ్రామంలో పర్యటించారు. దీంట్లో భాగంగా ప్రజలు వారి సమస్యలను వంగ లక్ష్మణ్ గౌడ్‌కి విన్నవించుకున్నారు. ఎమ్మెల్యేకి మా అల్లిపుర్ గ్రామం కేవలం ఓట్ల సమయంలోనే కనిపిస్తుందా.? ఓట్ల కోసం మాత్రం మా గ్రామంలో ప్రతి విధి, విధి తిరిగి, ప్రతి గడప తిరిగి ఓటేయండి, మీకు ఇల్లు ఇస్తం, పించన్ ఇస్తాం, అన్ని కబుర్లు చెప్పారు.. ఇప్పుడెక్కడ పోయింరు ..? మా గ్రామంలో రోడ్లు సరిగ్గా లేవు, మోరిలు లేవు, చిన్న పిల్లలు ఉన్న ఇళ్ళ మధ్య కాల్వలు లేవు, రోడ్లు అన్ని గుంతలు మిట్టలు.. ఎందుకీ పాలన .. ఎందుకీ వేదన ?? అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. వంగ లక్ష్మణ్ గౌడ్‌తో గ్రామస్థులు ప్రభుత్వంపై, నియోజక వర్గ పాలనపై తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో మార్పు మీ నుంచే మొదలవ్వాని కోరుకుంటున్నాలంటూ ప్రజలు వంగ లక్ష్మణ్ గౌడ్‌ని ఆశీర్వదించారు. నియోజకవర్గ నాయకులు జస్టిన్ బాబా, భోట్కా రమేష్, మూర్తి నాయక్, రాజు నాయక్, వంశీ రెడ్డి, సూర్య, లింగం నాయక్, రాకేష్, రమేష్, స్వామి, పవన్, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోతిన మహేష్ అధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం



**విజయవాడ, జనవరి 26 (నవభూమి) :** స్థానిక పోతిన రామారావు వీధి తమ్మిన గురవమ్మా సత్రం వద్ద 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని, రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియోజికవర్గ ఇంచార్జ్, నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ జండా వందనం చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాజు లేని రాజ్యంగా ప్రతి పౌరుడు ప్రజాస్వామ్యబద్ధంగా రాజు కాగల గొప్ప దేశం మనదని, దేశంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులు, సమాన హోదా రాజ్యాంగం ద్వారా కల్పించిన గొప్ప రోజని, వివిధ మతాలు, వివిధ భాషలు, వివిధ ప్రాంతాలు ఉన్న భారతదేశంలో అందరికీ సమాన హక్కులు రాజ్యాంగం ద్వారా కల్పించిన గొప్ప ప్రజాస్వామ్య దేశమని, ప్రపంచ దేశాల్లో భారతదేశం ప్రజాస్వామ్యానికి గొప్ప నిదర్శనమని కొనియాడారు. రాజకీయ లబ్ధి కోసం కొంత మంది కావాలనే ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని, కాబట్టి ప్రజలందరూ ఈ అంశాన్ని గ్రహించాలని మహేష్ కోరారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బ తీస్తూ వైఎస్ఆర్సిపి పాలన చేస్తుందని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాకుండా సొంత రాజ్యాంగాన్ని అమలు చేస్తుందని, వ్యక్తిగత ప్రయోజనాల కోసం ప్రాంతాలు మధ్య కులాల మధ్య మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నారని, జగన్ ఒకపక్క రైతులు కౌలు రైతులకు అన్యాయం చేస్తుంటే పవన్ కళ్యాణ్ కౌలు రైతులను ఆదుకునే రైతు బంధు అయ్యారని, పవన్ కళ్యాణ్ ప్రజల కోసం కుటుంబాన్ని వదులుకున్నారని, జగన్మోహన్ రెడ్డి పదవి కోసం కుటుంబాన్ని వదులుకున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో జగన్ నిరంకుశ పరిపాలన ప్రజలు చరమ గీతం పాడతారని, పవన్ కళ్యాణ్ లాంటి ఉత్తమ నాయకులని అందలం ఎక్కిస్తారని, అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజా సమస్యల పైన నిత్యం పోరాడుతున్నామని, అందుకనే పశ్చిమ నియోజకవర్గంలో మూడు సింహాల కాపాడినందుకు, హిందూ హైస్కూల్ ఇక్కడ ఉండాలని అందుకు, షాది ఖానా కోసం పోరాడినందుకు, విద్యుత్ ఛార్జీల మీద పోరాడినందుకు, కేటి రోడ్డు దుస్థితి పైన పోరాడినందుకు, నిరుద్యోగ యువత కోసం జాబ్ కాలండర్ కోసం పోరాడినందుకు, అక్రమ కేసులు పెట్టారని ఎన్ని కేసులు పెట్టినా ప్రజల తరఫున పోరాడుతూనే ఉంటామన్నారు. అనంతరం పిల్లలకు బిస్కట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ అధ్యక్షులు పోట్నూరి శ్రీనివాసరావు, నగర ఉపాధ్యక్షులు కామల్ల సోమనాదం, నగర అధికార ప్రతినిధి స్టాలిన్ శంకర్, రేకపల్లి శ్రీను, మొబీనా శ్రీదేవి దుర్గా రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంబటి రాంబాబుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డ రెడ్డి అప్పల నాయుడు



**ఏలూరు (జనస్వరం) :** జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ని బఫూన్ అని విమర్శించిన మంత్రి అంబటి రాంబాబుపై తీవ్ర స్థాయిలో మండి పడ్డ రెడ్డి అప్పల నాయుడు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ సంబరాలు రాంబాబు అనే బఫూన్ గాడు మాట్లాడుతున్నాడు. రోజురోజుకు పవన్ కళ్యాణ్‌ని తిట్టి వెలుగులోకి రావాలనే తపనతో సంబరాల రాంబాబు అనే వ్యక్తి పవన్ కళ్యాణ్‌ని విమర్శిస్తున్నాడు. నీ సొంత నియోజకవర్గంలోనే ఆరోపణలు చేస్తున్నారు. నీ నియోజకవర్గంలో ఎవరైనా మరణించినటువంటి వారికి వచ్చే ఇన్సూరెన్స్ డబ్బులు కూడా వాటిలో పర్సంటేజ్ అడుగుతున్నావని, దాంతోపాటు మీ సొంత పార్టీ ఎంపీటీసీలే నిన్ను విమర్శిస్తున్నారు. పేపర్లో చూస్తే ఈ సంబరాలు రాంబాబు కింద పని చేసినటువంటి ప్రజా నాయకులు స్థానిక నాయకులు గుర్తు రావట్లేదని అని చెప్పేసి ఎక్కడైనా సంబరాలు జరిగితే రికార్డింగ్ డాన్స్ చేసుకుంటున్నాడని నీ నియోజకవర్గ ప్రజలే నిన్ను తిట్టిపోస్తున్నారు. ఇప్పటికైనా గాని ఒక మంత్రిగా ఉండి ఒక ఇరిగేషన్ శాఖ మంత్రిగా బాధ్యతలో ఉండి నువ్వు మాట్లాడాల్సిన అటువంటి మాటలు మాట్లాడాలని నువ్వు చేయవలసిన పనులు చేయాలని హెచ్చరించారు. అంతేకాకుండా ముందు నీ శాఖ మీద అవగాహన పెంచుకో ? అంతేగాని జగన్ రెడ్డి మెప్పు కోసం పవన్ కళ్యాణ్‌ని విమర్శించాలనుకుంటే ఇక్కడ ఉన్న ప్రజలు పిచ్చి వాళ్ళు కాదని ఆ కృష్ణాజిల్లా మొత్తానికి మీ చరిత్ర ఏంటో తెలుసు. 30 సంవత్సరాలుగా నీ పరిస్థితి ఏంటో అందరికి తెలిసిందే. జగన్మోహన్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి దయవల్ల ఒకసారి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయినంతమాత్రాన పవన్ కళ్యాణ్‌ని విమర్శించే స్థాయి నీది కాదని తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. ఇకనుంచైనా నీ బుద్ధిని విధానాన్ని ఆలోచనను మార్చుకోవాలని ఖండిస్తున్నాం. లేని పక్షంలో జనసైనికులు చెప్పుతో కొట్టే పరిస్థితి వస్తుందని తెలియజేస్తున్నాను. వైసీపీ ప్రభుత్వం అన్ని విధాలుగా విఫలమైంది. ఎవర్ని పట్టించుకునే పరిస్థితి లేదు. హౌసింగ్ లోన్స్ కి ఇచ్చే పరిస్థితి లేదు. వైద్యం అందించే పరిస్థితి లేదు. పోలవరం నిర్మాణం పూర్తి చేస్తాం అని చెప్పినటువంటి మీరు కనీసం కాపర్ డ్యాం కూడా నిర్మాణం చేయలేన టువంటి పరిస్థితుల్లో ఉన్నారు. నీ శాఖ మీద కనీసం 10శాతం, 15శాతం కూడా అవగాహన లేదు. అవి పెంచుకొని ప్రజాసేవ చేస్తే వాళ్ళు ఏమైనా కరుణించి మళ్ళి నువ్వు గెలిచే అవకాశం ఉంటుంది. అంతేగాని పవన్ కళ్యాణ్‌ని తక్కువ చేసి మాట్లాడితే జనసైనికులు నీ తాటతీసి మూలకు కూర్చోబెడతారని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం. ఇప్పటినుంచి అయినా ఈ పిచ్చివాగుడు మాని మీ నోటిని కట్టడి చేయాలని జనసేన పార్టీ నుండి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధికార ప్రతినిధిగా హెచ్చరిస్తున్నాం అని అన్నారు.

## గడివిడి ఫ్యాక్టరీ కార్మికులు గుర్తింపు సంఘం ఎన్నికలు జరిపించాలి



**విశాఖపట్నం (జనస్వరం) :** గడివిడి ఫ్యాక్టరీ కార్మికులు గుర్తింపు సంఘం ఎన్నికలు జరిపించాలని జనసేన పార్టీ తరఫున విశాఖపట్నం లేబర్ కమీషనర్ ఆఫీసు వెళ్లి డిమాండ్ చేయడం జరిగింది. గుర్తింపు సంఘం ఎన్నికలు జరగగపోవడం వలన వలన కార్మికులు సమస్యలతో చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. కార్మికులకు రావాల్సిన ఫెసిలిటీస్ రావడం లేదన్నారు. కమిషనర్ ఆఫ్ లేబర్ వారికి జనసేన పార్టీ తరుపున డిమాండ్ చేయటం జరిగింది. ఈ సమావేశంలో జనసేన నాయకులు తుమ్మగంటి సూరినాయుడు, అడ్డాల రామ చంద్ర రాజు, యూనియన్ నాయకులు, రాజాన రమణ, ఆదినారాయణ తదితరులు పాల్గొనడం జరిగింది.

## జనసేన కార్యకర్తల ఆత్మీయ కలయిక

**నెల్లూరు (జనస్వరం) :** మేం విన్నాం మేమున్నాం జనసేన నెల్లూరు కార్యక్రమాన్ని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ 33 వ డివిజన్ నుండి కార్యకర్త చిన్న రాజా ఇంటి వద్ద నుంచి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనసేన పార్టీ కి పనిచేస్తున్న కార్యకర్తలు వారి కుటుంబ సభ్యుల మద్దతు తో వారి ఇరువు పొరుగు వారిని కూడా ప్రభావితం చేసే విధంగా జనసేన పార్టీ తరపున ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని, స్థానిక సమస్యలపై పార్టీ తరపున నిలబడేందుకు సిద్ధం కావాలని భరోసా ఇస్తూ తమ కుటుంబ సభ్యులు ఓట్లు వేయడమే కాక చుట్టుపక్కల వారిని బంధు మిత్రులను కలసి జనసేన పార్టీ కి మద్దతు కోరే విధంగా ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. కులమతాలకతీతంగా అందరికీ సమాన హోదా కల్పించే విధంగా మన బిడ్డల భవిత కోసం పోరాడేందుకు వచ్చిన నాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్‌కి ఈ సారి అవకాశం ఇచ్చి గెలిపించాల్సిన బాధ్యత మనకందరికీ ఉందని తెలిపారు. స్థానిక సమస్యలపై పోరాటానికి సిద్ధంగా ఉండాలని ఏ ఇబ్బందులు ఎదురైనా అండగా జిల్లా కమిటీ సభ్యులు తోడుగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ తో పాటు 33 వ డివిజన్ జనసేన నాయకుడు చిన్న రాజా, 42వ డివిజన్ నాయకుడు కంతర్ భాయ్, ప్రసన్న, అమీన్, ప్రశాంత్ గౌడ్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.



## కొండారెడ్డి బురుజుకి రా చూసుకుందాం

### లాయర్ జయరాం రెడ్డి

**అనంతపురం (జనస్వరం) :** బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి.. కొండారెడ్డి బురుజు దగ్గరికి రా చూసుకుందాం.. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి దగ్గరికి నువ్వు వెళ్లాలంటే? మమ్మల్ని దాటుకొని వెళ్లాలి? గుర్తుపెట్టుకో రాజకీయం అంటే నీలాగా గుర్తుకొచ్చినప్పుడు అవసరానికి రాయలసీమ ఉద్యమం గురించి మాట్లాడటం కాదని అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ జయరాం రెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాయలసీమని కోతలు కోయడం కాదు? ప్రత్యేక రాయలసీమ సాధించడానికి ఏం చేసావో చెప్పు? కేవలం నీ పబ్లిసిటీల పిచ్చుకో వెర్రి కూతలు కూస్తే చూస్తూ ఊరుకోం? నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి గురించి మాట్లాడే అర్హత యోగ్యత నీకు లేదు అని హెచ్చరిస్తున్నామన్నారు.

## జనసేనపార్టీ ఆధ్వర్యంలో మేధోమథనం

**గంగాధర నెల్లూరు (జనస్వరం) :** కార్వేటి నగరం మండల కేంద్రంలో మేధోమథనం కార్యక్రమం నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ పొన్న యుగంధర్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ సిద్ధాంతాలను, పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి బలంగా ఏ విధంగా తీసుకెళ్లలో చర్చించారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ సమిష్టిగా కష్టపడి మన నియోజకవర్గంలో జనసేన జండా ఎగిరేలా కృషి చేద్దామని తీర్మానించుకున్నారు.

ఈ కార్య క్రమానికి కార్వేటి నగరం మండల అధ్యక్షులు శోభన్ బాబు, పెనుమూరు మండల అధ్యక్షులు శ్రీనివాసులు, వెదురుకుప్పం మండల అధ్యక్షులు పురుషోత్తం, పాలసముద్రం మండల అధ్యక్షులు లతీష్, గంగాధర నెల్లూరు మండల ఉపాధ్యక్షులు వేంకటాద్రి, యస్ ఆర్ పురం మండలం అధ్యక్షులు చిరంజీవి, కర్వేటినగరం మండల ఉపాధ్యక్షులు విజయ్, సురేష్ రెడ్డి, సెల్వి, ప్రధాన కార్యదర్సులు వెంకటేష్, నరేష్, చంద్రమౌళి, నరసింహులు, వెదురు కుప్పం మండల ఉపాధ్యక్షులు సతీష్, సీనియర్ నాయకులు యతీశ్వర్ రెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్సులు భాను ప్రకాష్, రాఘువ, పాలసముద్రం మండల ఉపాధ్యక్షులు నవీన్, ప్రధాన కార్యదర్శి ఆకాష్, గంగాధర నెల్లూరు మండల ప్రధాన కార్యదర్శి శివ, సంయుక్త కార్యదర్శి కేశవులు, జనసేన నాయకులు భరత్, శివ, అజయ్ పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కార్యకర్తల ఆత్మీయ పలకరింపు

**నెల్లూరు (జనస్వరం) :** 32వ డివిజన్ క్రియాశీలక కార్యకర్త ప్రసన్నను వారి కుటుంబ సభ్యులను ఇరుగు పొరుగు వారిని కలిసి కుటుంబ సమేతంగా ఈ సారి జనసేనకు అవకాశం ఇవ్వాలంటూ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ 2వ రోజు కార్యక్రమాన్ని సాగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి జనసేన పార్టీ పై పవన్ కళ్యాణ్ గారి మీద అభిమానం ఉందని ఈ అభిమానంను బూతు స్థాయి దాకా తీసుకెళ్ళి గాజు గ్లాసు కు ఓటు వేసే దాకా తమ వంతు కృషి చేస్తామని, ఏ కార్యకర్తకు ఇబ్బంది ఎదురైన జిల్లా కమిటీ తరపున లీగల్ సెల్ తరపున గట్టిగా నిలబడి పోరాడుతామని స్థానిక సమస్యలపై సమర శంఖం పూరించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి కార్యకర్తను కలిసి పార్టీ కోసం పనిచేసేందుకు సిద్ధం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా జనసేన పార్టీ జిల్లా గునుకుల కిషోర్ తో పాటు ప్రశాంత్ గౌడ్, అమీన్, హేమంత్ యాదవ్, మౌనేష్ తదితరులు పాల్గొన్నారు.

## వలసలను అరికట్టడంలో ప్రభుత్వం విఫలం అయింది

### జనసేన వీర మహిళ ఎరుకుల పార్వతి

**ఆలూరు (జనస్వరం) :** కర్నూలు జిల్లాలో పాలకుల నాయకులు అభివృద్ధి చేశామని చెప్తున్నారు. కుల మతాలు కతీతంగా సంక్షేమ పథకాలు వలన ప్రజలకు మేలు జరుగుతుందని చెప్తున్నారు. అభివృద్ధి చేశామని చెప్పడం ఏమిటో విడ్డూరంగా ఉందని జనసేన వీర మహిళ ఎరుకుల పార్వతి ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. ఆమె మాట్లాడుతూ  అభివృద్ధి జరిగి ఉంటే కొన్ని గ్రామాల నుండి వలసలు ఎందుకు వెళ్తారు. అభివృద్ధి జరిగితే వలసలు ఎలా వెళ్తారని ప్రశ్నించారు. గ్రామాల్లో నుండి ప్రజలు వలసలు వెళ్తుంటే మరి గడప గడప కార్యక్రమం ఎలా నిర్వహిస్తున్నారని అన్నారు. చదువుకున్న నిరుద్యోగ యువకులు తాపీ మేస్త్రిగా మారిపోయారు.

వలసలను అరికట్టడంలో ప్రభుత్వం విఫలం అయిందని కర్నూలు జిల్లాలో అధికార పార్టీ నాయకులు మాత్రం నోరు ఎందుకు మెదపడం లేదని మండిపడ్డారు. వలసలనివారణపై సమక్ష సమావేశం ఎందుకు నిర్వహించలేక పోయారు. జిల్లాలో నాయకులు పదవుల కోసం పాకులాడుతున్నరే తప్ప ప్రజల సమస్యలపై స్పందించడం లేదు. కర్నూలు జిల్లాలో కొన్ని గ్రామాల్లో నుండి కుటుంబాలు వలసలు వెళుతుంటే ఎందుకు మౌనంగా ఉన్నారు. అధికారులు మాత్రం వలసలు వెళ్ళవద్దు గ్రామాల్లో ఉపాధి పనులు కల్పిస్తామని చెబుతున్నారే తప్ప పూర్తిస్థాయిలో వలసలు నివారించడంలో విఫలమయ్యారని ఆవేదన వ్యక్తపరిచారు.

జిల్లా ఉన్నతాధికారులు స్పందించి గ్రామాల్లోని ఉపాధి కల్పించే వలసలు నివారించాలని కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం జనసేన వీరమహిళ ఎరుకుల పార్వతి అన్నారు.

జనస్వరం
అక్షరమే ఆయుధం
www.janaswaram.com

పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తపత్రిక (వార సంచిక) నందు మీ వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటన లను మన వార్తా పత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా..? మీ సమ స్యలను మా పత్రికలో విన్నవించుకోవాలని అనుకుంటున్నారా..? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ కింది వాటిని పంపించండి
వాట్సాప్ / టెలిగ్రామ్ - 9642067900
జీ మెయిల్ - janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్ సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తా ప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా, చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము..
phone pe / google pay
UPI id : janaswaram@ybl